# తెలంగాణకు నిధుల కోసం అవసరమైతే ధర్నా చేస్తాం: రేవంత్ రెడ్డి

**రాష్ట్రానికి నిధులు రాకూడదని బీఆర్ఎస్ చూస్తోందని విమర్శ**

**రాష్ట్ర అభివృద్ధి, నిధులపై చర్చకు సిద్ధమన్న రేవంత్ రెడ్డి**

**కిషన్ రెడ్డి చర్చకు సిద్ధం కావాలన్న ముఖ్యమంత్రి**



హైదరాబాద్ మార్చి 10 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

తెలంగాణకు నిధుల విషయంలో అవసరమైతే, సందర్భం వస్తే ఢిల్లీలో ధర్నా చేస్తామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రానికి నిధులు రాకూడదని బీఆర్ఎస్ చూస్తోందని ఆరోపించారు. సీఎల్పీలో ఆయన మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, నిధులపై తాము చర్చకు సిద్ధమని చెప్పారు. ఈ అంశాలపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చర్చకు సిద్ధం కావాలని సవాల్ విసిరారు. కిషన్ రెడ్డితో చర్చకు తాను, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వస్తామని ఆయన పేర్కొన్నారు. తెలంగాణకు అధిక నిధులు ఇచ్చినట్లు నిరూపిస్తే కిషన్ రెడ్డికి, బీజేపీ నాయకులకు సన్మానం చేస్తామని అన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థిగా విజయశాంతి నామినేషన్.. హాజరైన సీఎం రేవంత్ రెడ్డి

**నామినేషన్ దాఖలు చేసిన విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్ నాయక్**

**నామినేషన్ కార్యక్రమానికి హాజరైన రేవంత్ రెడ్డి**

**సీపీఐ నుండి నెల్లికంటి సత్యం నామినేషన్ దాఖలు**



హైదరాబాద్ మార్చి 10 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

తెలంగాణలో కాంగ్రెస్ ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులుగా విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్ నాయక్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హాజరయ్యారు. శాసనసభలో ఎమ్మెల్యేల సంఖ్యా బలాన్ని బట్టి కాంగ్రెస్‌కు నాలుగు, బీఆర్ఎస్‌కు ఒక ఎమ్మెల్సీ దక్కనున్నాయి. తమకు వచ్చే నాలుగు సీట్లలో పొత్తు ధర్మం ప్రకారం కాంగ్రెస్ ఒక ఎమ్మెల్సీ స్థానాన్ని సీపీఐకి కేటాయించింది. సీపీఐ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నెల్లికంటి సత్యం నామినేషన్ దాఖలు చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఐతో కాంగ్రెస్ పొత్తు పెట్టుకుంది. తమకు రెండు అసెంబ్లీ స్థానాలు కేటాయించాలని సీపీఐ కోరగా, కొత్తగూడెం మాత్రమే కేటాయించింది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఒక సీటును కేటాయిస్తామని హామీ ఇచ్చింది. ఈ హామీ మేరకు ఈ సీటును కేటాయించింది.


# మహిళల చేతిలో పాశుపతాస్త్రం..

# శక్తి యాప్

**ఆప్షన్స్‌పై క్లిక్ చేస్తే చాలు, నిమిషాల్లో పోలీసు రక్షణ**

**భద్రతతో కూడిన ప్రయాణానికి భరోసా**

**అందుబాటులోకి తెచ్చిన రాష్ట్ర పోలీసులు**



**అమరావతి: ప్రైవేటు సంస్థ ఉద్యోగిని ప్రమీల విధులు ముగించుకుని ఇంటికెళ్లేటప్పుడు కొందరు ఆకతాయిలు రోజూ ఆమె వెంటపడుతూ వెకిలిచేష్టలకు పాల్పడుతున్నారు. ఈ వేధింపుల నుంచి ఎలా బయటపడాలో అర్థంకాక ఇన్నాళ్లు సతమతమైన ఆమెకు.. ఇక ఆ ఆందోళనే అక్కర్లేదు. ఏపీ పోలీసు శాఖ తీసుకొచ్చిన 'శక్తి' యాప్‌ను ఫోన్‌లో డౌన్‌లోడ్ చేసుకుని, అందులో 'ఎస్‌వోఎస్' ఆప్షన్‌పై నొక్కితే చాలు, నిమిషాల్లో పోలీసులు ఘటనాస్థలికి వచ్చి, ఆకతాయిల ఆటకట్టించి, ఆమెను రక్షిస్తారు.**

సెమినార్‌కు హాజరయ్యేందుకు విశాఖపట్నం వెళ్లిన మాధురి.. రైల్వేస్టేషన్ నుంచి హొటల్‌కు అర్ధరాత్రి ఆటోలో ఒంటరిగా ప్రయాణించాల్సి వచ్చింది. కొత్త ప్రాంతం.. వేళగాని వేళ.. ఆమెలో ఏ మూలనో భయం వెంటాడుతుంది. మాధురియే కాదు, ఏ మహిళా ఇలా భయపడుతూ ప్రయాణించాల్సిన అవసరం లేదు. 'శక్తి' యాప్‌లో 'సేఫ్ ట్రావెల్' ఆప్షన్‌ను ఎంచుకుంటే చాలు, ధీమాగా, ధైర్యంగా, సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవచ్చు.

రాష్ట్రంలోని మహిళలు, చిన్నారుల భద్రత, రక్షణ కోసం పోలీసు శాఖ కొత్తగా 'శక్తి' యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ నెల 8న ప్రకాశం జిల్లా మార్కాపురంలో సీఎం చంద్రబాబు దీన్ని ఆవిష్కరించారు. సెల్‌ఫోన్‌లో ఈ యాప్ ఉంటే నిరంతరం ఓ సోదరుడు మీ వెన్నంటి తోడుగా ఉన్నట్టేనని, మహిళల చేతిలో ఇది పాశుపతాస్త్రమని అభివర్ణిస్తున్నారు పోలీసులు. శక్తి యాప్‌లోని ఏ ఫీచర్లు, ఏ పరిస్థితుల్లో, ఎలా ఉపయోగపడతాయో తెలుసుకుందాం..

### ఫోన్ ఊపినా పోలీసులు వస్తారు.. ఎస్‌వోఎస్ మీట

అత్యవసర పరిస్థితులు, ఆపదలో చిక్కుకున్న మహిళలు ఈ యాప్ ఓపెన్ చేసి అందులోని ఎస్‌వోఎస్ ఆప్షన్‌పై నొక్కితే, వెంటనే 10 సెకన్ల నిడివిగల వీడియో, ఆడియో ఆటోమేటిక్‌గా రికార్డై ఘటనా స్థలం లొకేషన్‌తో సహా పోలీసు కంట్రోల్ రూమ్‌కు సమాచారం చేరిపోతుంది. బాధితురాలు ఏ పరిస్థితుల్లో ఉన్నారో పోలీసులకు అర్థమవుతుంది. నిమిషాల వ్యవధిలో వారు ఘటనా స్థలానికి వచ్చి రక్షిస్తారు. యాప్ సెట్టింగ్స్‌లోని 'హ్యాండ్ గెస్చర్' అనే ఆప్షన్ ఆన్ చేసి పెట్టుకుంటే, ఎస్‌వోఎస్ మీట నొక్కలేని పరిస్థితుల్లో ఉన్నా సరే, ఫోన్ అటూఇటూ గట్టిగా ఊపినా (షేక్ ట్రిగ్గర్) పోలీసు కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందుతుంది.

### సురక్షిత ప్రయాణానికి భరోసా.. సేఫ్ ట్రావెల్

మహిళలు ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి ఆటోలు, క్యాబ్‌లు లేదా ఇతర వాహనాల్లో ఒంటరిగా ప్రయాణించే సందర్భాల్లో సురక్షిత ప్రయాణం కోసం యాప్‌లోని 'సేఫ్ ట్రావెల్' ఆప్షన్‌ను ఎంపిక చేసుకోవాలి. అందులో 'న్యూ ట్రాక్ రిక్వెస్ట్'లోకి వెళ్లి ఆమె బయల్దేరిన ప్రాంతం, గమ్యస్థానం వివరాలు, వెళ్తున్న వాహనం నంబరు తదితరాలు నమోదు చేయాలి. వాహనాన్ని, ఆ మార్గాన్ని పోలీసు కంట్రోల్ రూం నుంచి గమనిస్తారు. వాహనం నిర్దేశిత మార్గంలో వెళ్తుందో లేదో పర్యవేక్షిస్తారు. వేరే మార్గంలో వెళ్తుంటే, వెంటనే స్థానిక పోలీసులను అప్రమత్తం చేసి, ఆమెను కాపాడతారు.

### ఠాణాకు వెళ్లకుండానే ఫిర్యాదు.. గివ్ ఏ కంప్లైంట్

మహిళలు అత్యవసర పరిస్థితుల్లో పోలీసుస్టేషన్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండానే ఈ యాప్ ద్వారా పోలీసులకు ఫిర్యాదు చేయొచ్చు. 'గివ్ ఏ కంప్లైంట్' విభాగంలోకి వెళ్లి, జిల్లా, పోలీసుస్టేషన్‌ను ఎంపిక చేసుకోవాలి. ఏ అంశంపై ఫిర్యాదు చేస్తున్నారో పేర్కొని, మీ వివరాలు నమోదు చేయాలి. కాగితంపై రాసిన లేదా టైప్ చేసిన ఫిర్యాదు ప్రతిని అప్‌లోడ్ చేయాలి. దాన్ని పరిశీలించి, పోలీసులు మిమ్మల్ని సంప్రదిస్తారు. వేధింపులు, గృహహింస, అత్యాచారం, లైంగిక దాడులు, ఈవ్ టీజింగ్, పరువు హత్య, యాసిడ్ దాడులు, మానవ అక్రమ రవాణా, బలవంతపు వివాహాలు, బాల్య వివాహాలు, అపహరణలు, సైబర్ బుల్లీయింగ్, ఫొటో మార్ఫింగ్ తదితర నేరాలపై ఫిర్యాదు చేయొచ్చు.

### కుటుంబ కౌన్సెలింగ్ పొందొచ్చు

గృహహింస, కుటుంబ తగాదాలు, మద్యం మత్తులో భర్త వేధింపులు తదితర నేరాలపై ఫ్యామిలీ కౌన్సెలింగ్ తీసుకునేందుకు ఈ యాప్ ద్వారా కోరవచ్చు. చిన్నారులు అదృశ్యమైతే, ఆచూకీ కనుగొనేందుకు.. వారి పేరు, వయసు, చివరిసారిగా చూసిన లొకేషన్, ఫొటో తదితర వివరాలు అప్‌లోడ్ చేస్తే పోలీసులు స్పందించి చర్యలు తీసుకుంటారు. ఆపదలో ఉన్నప్పుడు అత్యవసర సమాచారాన్ని పంపేందుకు వీలుగా కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులవి ఐదుగురి ఫోన్‌నంబర్లను ఈ యాప్‌లో నమోదు చేసుకోవచ్చు. ఎస్‌వోఎస్ సందేశం పంపినా, సేఫ్ ట్రావెల్ ఆప్షన్ వినియోగించినా, పోలీసులతో పాటు ఈ ఐదు నంబర్లకూ మెసేజ్ వెళ్తుంది. బహిరంగ మద్యపానం, గంజాయి, మాదకద్రవ్యాల వినియోగం, చీకటి ప్రదేశాల్లో ఇబ్బందులు, పబ్లిక్ న్యూసెన్స్ తదితర అంశాలపైనా ఈ యాప్‌లో ఫిర్యాదు చేయొచ్చు. రాష్ట్రవ్యాప్తంగా పోలీసుస్టేషన్లు, అక్కడి ఎస్‌హెచ్‌వోల ఫోన్‌నంబర్లు, అత్యవసర నంబర్లు పొందొచ్చు. నైట్ షెల్టర్ల సమాచారం తెలుసుకోవచ్చు. డయల్ 100, డయల్ 112 నంబర్లకు ఈ యాప్ నుంచే నేరుగా కాల్ చేయొచ్చు. కూటమి ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన వాట్సప్ గవర్నెన్స్ సేవల కోసం ఈ యాప్‌లో లింక్ ఇచ్చారు.

# మంగళగిరిలో ఉచిత ఎలక్ట్రికల్ బస్సు సేవలకు శ్రీకారం

**-ఎయిమ్స్ కు ఒకటి, లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి మరొకటి**

**-సిఎస్ఆర్ కింద ఎలక్ట్రిక్ బస్సులను అందజేసిన మెగా ఇంజనీరింగ్**

**-ఉచిత బస్ సర్వీసులను ప్రారంభించిన మంత్రి లోకేష్**



మంగళగిరి మార్చి 10 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

మంగళగిరి నియోజకవర్గ పరిధిలో ఉచిత ఎలక్ట్రికల్ బస్సు సేవలను రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఉండవల్లి నివాసంలో సోమవారం జెండా ఊపి ప్రారంభించారు. సుదూర ప్రాంతాల నుంచి ఎయిమ్స్ హాస్పటల్, పానకాల లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి వచ్చే ప్రజలు రాకపోకలకు ఇబ్బంది పడుతున్న విషయం మంత్రి లోకేష్ దృష్టికి వచ్చింది. సిఎస్ఆర్ నిధుల నుంచి బస్సులను సమకూర్చాల్సిందిగా మెగా ఇంజనీరింగ్ %డ% ఇన్ ఫ్రాస్ట్రక్చర్ (మెయిల్)ను మంత్రి లోకేష్ అభ్యర్థించారు. లోకేష్ విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన మెయిల్ ఫౌండేషన్ రూ. 2.4కోట్ల విలువైన రెండు అత్యాధునిక ఒలెక్ట్రా 7 మీటర్ల ఎలక్ట్రిక్ బస్సులను అందజేసింది. ఈ బస్సుల్లో ఒకటి మంగళగిరి బస్టాండు నుంచి ఎన్ఆర్ఐ జంక్షన్, డిజిపి ఆఫీసు మీదుగా ఎయిమ్స్ కు నడుస్తుంది. మరొకటి మంగళగిరి బస్టాండు నుంచి ఎన్ఆర్ఐ జంక్షన్ మీదుగా పానకాలస్వామి గుడివరకు నడుస్తుంది. ఎయిమ్స్ కు వెళ్లే బస్సు ఉదయం 6గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు, పానకాలస్వామి ఆలయానికి వెళ్లే బస్సు ఉదయం 7నుంచి రాత్రి 8గంటల వరకు ప్రయాణీకులకు ఉచితంగా సేవలందిస్తుంది. . ప్రతి బస్సు 18 మంది ప్రయాణికుల సామర్థ్యంతో ఒక ఛార్జీతో 150 కి.మీ. వరకు నడపగలదు. ఈ బస్సులు డిజిటల్ ఇన్స్ట్రుమెంట్ ప్యానెళ్లు, ఎలక్ట్రానిక్ హైడ్రాలిక్ పవర్ స్టీరింగ్, రియల్-టైమ్ వెహికల్ ట్రాకింగ్ సిస్టమ్స్, రివర్స్ పార్క్ అసిస్ట్ సిస్టమ్స్ వంటి అత్యాధునిక సౌకర్యాలతో భద్రతాప్రమాణాలు కలిగి ఉంటాయి. ఈ కార్యక్రమంలో ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ లిమిటెడ్ ఛైర్మన్ %డ% మేనేజింగ్ డైరెక్టర్ కె.వి. ప్రదీప్, ఎయిమ్స్ డైరక్టర్ శాంతా సింగ్, డిప్యూటీ డైరక్టర్ శశికాంత్, లక్ష్మీనరసింహస్వామి ఆలయ కార్యనిర్వహణాధికారి ఎ.కోటిరెడ్డి, టిటిడి బోర్డు మెంబర్ తమ్మిశెట్టి జానకీదేవి, పద్మశాలి కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, దుగ్గిరాల మండల పార్టీ అధ్యక్షురాలు కేశంనేని శ్రీఅనిత, తాడేపల్లి మండల పార్టీ అధ్యక్షుడు అమరా సుబ్బరావు, తాడేపల్లి పట్టణ పార్టీ అధ్యక్షుడు వల్లభనేని వెంకట్రావు, టిడిపి నాయకులు గోవాడ దుర్గారావు, కొల్లి శేషు, షేక్ రియాజ్, తాళ్ల అశోక్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# అమెరికాకు హెచ్చరిక.. తొలి అణు జలాంతర్గామిని ఆవిష్కరించిన ఉత్తర కొరియా

**దక్షిణ కొరియా, అమెరికా లక్ష్యంగా అణు జలాంతర్గామిని నిర్మిస్తున్న నార్త్ కొరియా**

**'అణు ఆధారిత వ్యూహాత్మక గైడెడ్ మిసైల్ జలాంతర్గామి'గా అభివర్ణించిన ఆ దేశ మీడియా**

**10 క్షిపణులను మోసుకెళ్లగలిగే సామర్థ్యం దీని సొంతం**



దక్షిణ కొరియా, అమెరికాలకు సైనికంగా సవాలు విసురుతున్న ఉత్తర కొరియా తాజాగా రష్యా సాయంతో అభివృద్ధి చేసిన నిర్మాణంలో ఉన్న తొలి అణు జలాంతర్గామిని ఆవిష్కరించింది. ఇందుకు సంబంధించిన ఫొటోలను ఆ దేశ అధికారిక మీడియా శనివారం విడుదల చేసింది. దీనిని 'అణు ఆధారిత వ్యూహాత్మక గైడెడ్ మిసైల్ జలాంతర్గామి'గా అభివర్ణించింది. దీనిని నిర్మిస్తున్న షిప్‌యార్డ్‌ను ఆ దేశ సుప్రీం లీడర్ కిమ్ జోంగ్ ఉన్ సందర్శించినట్టు పేర్కొంది. అయితే, అంతకుమించి వివరాలను వెల్లడించలేదు. ఈ నౌక 6 వేల టన్నుల తరగతి లేదా, 7 వేల టన్నుల తరగతికి చెందినదిలా కనిపిస్తోందని, 10 క్షిపణులను మోసుకెళ్లే సామర్థ్యం దీనికి ఉందని సియోల్‌లోని హన్యాంగ్ యూనివర్సిటీలో బోధకుడిగా పనిచేస్తున్న దక్షిణ కొరియా జలాంతర్గామి నిపుణుడు మూన్ క్యూన్ సిక్ తెలిపారు. 'వ్యూహాత్మక గైడెడ్ క్షిపణులు' అనే పదాన్ని ఉపయోగించారంటే అది అణ్వాయుధ సామర్థ్యం కలిగినదని అర్థమని ఆయన పేర్కొన్నారు. తమను (దక్షిణ కొరియా), అమెరికాను భయపెట్టేందుకే దీనిని నిర్మిస్తున్నారని ఆయన వివరించారు. ఈ విషయం తమ దృష్టికి కూడా వచ్చిందని, కాకపోతే అంతకుమించిన వివరాలు తెలియరాలేదని అమెరికా జాతీయ భద్రతా మండలి అధికార ప్రతినిధి బ్రియాన్ హక్స్ పేర్కొన్నారు.






డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా

తెలుగురాష్ట్రం దినపత్రిక

https://epaper.teluguraastram.com

మంగళవారం 11 మార్చి 2025

# పేరాబత్తులకు గజమాలతో ఘనస్వాగతం



ఐ.పోలవరం, మార్చి 10 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఉమ్మడి పశ్చిమ -తూర్పు గోదావరి జిల్లాల పట్టభద్రుల కూటమి ఎం. ఎల్ .సి పేరాబత్తుల రాజశేఖర్ ఘన విజయం సాధించి,మొదటి సారిగా ఆయన స్వగ్రామం జి.వేమవరం గ్రామానికి విచ్చేశారు. మండల పరిధిలోని పలు గ్రామాల నుంచి భారీగా అభిమానులు ఎదుర్లంక భార్యావార్తకి అనంతరం రాజశేఖర్ గజమాలతో స్వాగతం తొలుత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ , కోనసీమ ముద్దుబిడ్డ మాజీ లోక్ సభ స్పీకర్ జిఎంసి బాలయోగి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం భారీ ర్యాలీతో బాణాసంచా,తారాజువ్వలతో తిమార్ డప్పులతో మారు మోగించారు.దారి పొడుగునా పలువురు పుష్పగుచ్ఛాలు,పూల దండలు వేసి,శాలువాతో సత్కరించి అభినందించారు. అనంతరం ఇంటికి వచ్చిన వారందరికి భోజనం ఏర్పాట్లు చేశారు.రాజశేఖర్ వెంట ముమ్మిడివరం నియోజకవర్గం మాజీ ఎం.ఎల్.ఎ చెల్లి వివేకానంద, లంకెలపల్లి బుల్లయ్య,రాయపురెడ్డి నీలకంతేశ్వరరావు,పేరాబత్తుల వెంకట రమణ, బీర సత్య కుమారి, మద్దింశెట్టి పురుషోత్తం, చోడిశెట్టి బ్రహ్మానందం, కాగిత బాలయోగి,చిలువూరి సుబ్బరాజు,గాలిదేవర పద్మనాభం,పెంటా రవి,శివరాం కృష్ణ, బీర సత్యనారాయణ,బాల ఆనందకుమార్ (పెద్ద )చోడిశెట్టి సుబ్బారావు,కోళ్ల దొరబాబు పాల్గొన్నారు.

# కాట్రేనికోన లో ఆర్ట్ గ్యాలరీ ప్రారంభం



కాట్రేనికోన, మార్చి 10 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

క్రియేటివ్ హార్ట్స్ అకాడమీ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ప్రముఖ చిత్రకారులు అంజి ఆకొండి ఆధ్వర్యంలో కాట్రేనికోనలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్ట్ గ్యాలరీ నిఅమలాపురం డిఎస్పీ టి ఎస్ ఆర్ కె ప్రసాద్ ఆదివారం ప్రారంభించారు. గత పది సంవత్సరాలుగా చిత్రకళలో ఎనలేని కృషి చేస్తూ ,రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయిలో ఎన్నో అవార్డులను, పురస్కారాలు అందుకుని జాతీయస్థాయిలో కొన్ని వందలమంది విద్యార్థులకు చిత్రకళలో శిక్షణ ఇస్తున్న అంజి ఆకోండి ని డిఎస్పి అభినందించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే కాకుండా హైదరాబాద్ సాలార్ జంగ్ మ్యూజియం, జె ఎన్ టి యు ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ లో కూడా క్రియేటివ్ హార్ట్స్ సంస్థ ద్వారా వందల సంఖ్యలో చిత్రకారులతో చిత్రకళ ప్రదర్శనలు చేయడం జరిగిందనీ, అదే స్ఫూర్తితో పల్లెటూరిలో సైతం చిత్రకళ మీద అందరికీ ప్రోత్సాహం అందించాలని,చిత్రకళ మీద ఆసక్తి ఉన్న ప్రతీ ఒక్కరికి ప్రదర్శన చేసే అవకాశం లభించాలని సదుద్దేశ్యంతో ఈ ఆర్ట్ గ్యాలరీ ఏర్పాటు చేస్తునట్లు అంజి ఆకొండి తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ చిత్రకారులకు గౌరవ సత్కారాలు చేసినట్లుఆయన తెలిపారు. పాలకొల్లు కు చెందిన ప్రముఖ చిత్రకారులు మార్లపూడి ఉదయ్ కుమార్ ని చిత్రకళా తపస్వి అనే బిరుదుతో సత్కరించడం జరిగిందనీ అంజి తెలిపారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన 60 మంది చిత్రకారులకు బహుమతులు అందజేసినట్లు ఆయన తెలిపారు. క్రియేటివ్ హార్ట్స్ సంస్థ ద్వారా ఎంతోమంది చిత్ర కారులను ప్రోత్సహిస్తున్న అంజిని పలువురు అభినందించారు

## ప్రజా సమస్యలపై తక్షణం స్పందించే

# నాయకుడు తులసి భాస్కరరావు



మలికిపురం మార్చి 10 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ప్రజా సమస్యలపై తక్షణం స్పందించే స్వభావం ఉన్న నాయకుడు గెద్దం తులసి భాస్కరరావు అని పలువురు నాయకులు అన్నారు.మలికిపురం బహుజన సమన్వయ సమాఖ్య అధ్యక్షులు ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకుడు మలికిపురం రోటరీ క్లబ్ సభ్యులు గెడ్డం తులసి భాస్కరరావు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఎక్కడ ఎ సమస్య ఉన్న పరిష్కారానికి తన వంతు కృషి చేసే వ్యక్తి నేనున్నానని ఆదుకుని ఏ సమయమైన సమస్య పట్ల పరిష్కారానికి కృషి చేసే నాయకుడు తులసి భాస్కరరావు అని రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ బత్తుల ఝాన్సీ భాయ్ తెలిపారు.ఘనంగా పుట్టినరోజు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గెడ్డం ఫిలిప్ రాజు,నల్లి శివకుమార్,మట్టా రవి,డి జగదీప్,తోలేటి సతీష్,సోమిశెట్టి మురళి కృష్ణ,డాక్టర్ గొల్ల జేసురత్నం,రాపాక విజయరావు,కడలి గిరి బాలకృష్ణ,చొప్పల మత్తయ్య పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు.



ఆత్రేయపురం మార్చి 10 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన ఆత్రేయపురం మండలం వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామివారి దేవస్థానంలో స్థానిక శాసనసభ్యులు బండారు సత్యానందరావు పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో అన్నదానం కోసం నిర్మించిన భవనాన్ని పునః ప్రారంభించి, తాత్కాలిక అన్నదాన భవనంలో నిర్మించిన ఫ్లోరింగ్ ను, అలాగే అదనపు గోశాలను ఎమ్మెల్యే సత్యానందరావు ప్రారంభించారు. అనంతరం స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తుల దాహార్తిని తీర్చేందుకు దేవస్థానం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే సత్యానందరావు ప్రారంభించారు. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్ల కోసం వెంకటేశ్వర స్వామివారి దేవస్థానం ఆధ్వర్యంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను సత్యానందరావు పరిశీలించారు. అభివృద్ధి పనులలో జాప్యం చేస్తే సహించేది లేదని ఎమ్మెల్యే హెచ్చరించారు. నెలాఖరు నాటికి పనులు పూర్తి చేయాలని దేవస్థానం అధికారులను, గుత్తేదారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్), కరుటూరి నరసింహారావు, కాయల జగన్నాథం, ఏపుగంటి వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.


# చర్చలకు రాకపోతే కార్యకలాపాలు స్తంభింప చేస్తాం.....

**ప్రోమోటెక్ కంపెనీ మోసం చేసిందంటూ కలెక్టరేట్ ఎదుట ఓడలరేవు గ్రామస్తులు నిరసన...**

**కలెక్టర్కు వినతిపత్రం అందజేత...**

అమలాపురం, మార్చి 10 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఓడలరేవు ఓఎన్జిసి నిర్మాణ పనుల్లో కాంట్రాక్ట్ సంస్థ అయినా ప్రోమోటెక్ కంపెనీ ఇచ్చిన హామీ నెరవేర్చకుండా ఓడలరేవు గ్రామ ప్రజలను మోసం చేసిందని ఆ గ్రామస్తులు సోమవారం కలెక్టరేట్ ఎదుట నిరసనకు దిగి జిల్లా కలెక్టర్కు వినతి పత్రాన్ని



అందజేశారు. గ్రామంలో నిరుద్యోగులైన యువకులకు వారి అర్హతలను బట్టి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని మాట ఇచ్చారని, కానీ తీరా ఆ మాట తప్పి మోసానికి పాల్పడ్డారని మండిపడ్డారు. కంపినీ కేవలం 18 మందికి ఉద్యోగాలు ఇచ్చి చేతులు దులుపుకుందని, ఇంకా చాలామంది ఉపాధి ఉద్యోగ అవకాశాలు లేక ఖాళీగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో మిగిలిపోయిన అర్హులైన యువకులకు వారి అర్హతను బట్టి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని లేకపోతే సంస్థ కార్యకలాపాలను స్తంభింప చేస్తామని హెచ్చరించారు. ప్రజా ప్రతినిధులు జోక్యం చేసుకొని తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఓడలరేవు ఓఎన్జీసీ టెర్మినల్ ముందు గ్రామస్తులు నిర్వహిస్తున్న కంపెనీ యాజమాన్యానికి చలనం లేదని మండిపడ్డారు. సంస్థ తమ డిమాండ్లను గనక అంగీకరించుకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఉద్యమకారులకు మండల టిడిపి అధ్యక్షులు, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ దెందుకూరు సత్తిబాబు రాజు, జనసేన నాయకుడు గుర్రం కృష్ణ నిరసనలో



పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో కొల్లు విష్ణుమూర్తి, నాతి లెనిన్ బాబు, కొల్లు త్రిమూర్తులు, కొప్పాడి వెంకట రామకృష్ణ, పెమ్మని వెంకట రామారావు, గుండుమెను శ్రీనివాసరావు, సోమని వెంకట రమణ, పొన్నమండ ఏసుబాబు, మందపాటి రామకృష్ణ, పినపోతు రామకృష్ణ, రేఖడి శేషగిరి, జగతాని శ్రీనివాసరావు, పొన్నమండ వెంకటరమణ, కానుమెను రామకుమార్, కామాడి గంగా భవాని, ఇల్లింగి శ్రీను, పెనపోతు ప్రకాష్, అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# గత పాలకుల నిర్లక్ష్యంతో నేటికీ వాడపల్లి భక్తుల అవస్థలు

**-ప్రతి భక్తునికీ స్వామివారి దర్శనం కల్పిస్తాం.**

**-భక్తుల తాకిడి పెరగటం వల్లే కొన్ని ఇబ్బందులు.**

**-ఆలయ అభివృద్ధి పనులు పూర్తిచేసి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తాం.**

**-ఎమ్మెల్యే సత్యానందరావు**

ఆత్రేయపురం, మార్చి 10 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

కోనసీమ తిరుమల, ఏడువారాల వెంకన్నగా విరాజిల్లుతున్న ఆత్రేయపురం మండలం వాడపల్లి గ్రామంలో



చందన స్వరూపుడు స్వయంభుగా వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామివారి దర్శనానికి వచ్చే ప్రతి భక్తునికీ సౌకర్యవంతమైన దర్శనం కల్పిస్తామని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. సోమవారం వాడపల్లి వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే అనంతరం అన్నప్రసాద భవనంలో జరిగిన పాత్రికేయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ గడచిన శనివారం నాడు స్వామివారిని దర్శించుకోవడం కోసం వచ్చే భక్తులు ఊహించిన దానికంటే ఎక్కువ తాకిడి పెరగటం వల్ల కొన్ని ఇబ్బందులు ఎదురవు తున్నాయనే విషయం తెలుసుకుని, ఆలయ అధికారులు తక్షణ చర్యలు తీసుకుని, భక్తులకు దర్శనం కల్పించారని తెలిపారు. ఆలయ అభివృద్ధి కోసం గత పాలకులు చేసిన నిర్లక్ష్యం నేటికీ కొన్ని ఇబ్బందులు తలెత్తుతున్నాయని గుర్తుచేశారు. వాటిని సరిదిద్దడం కోసమే కొన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని చెప్పారు. వాటివల్ల భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా స్వామివారి దర్శనానికి అవకాశం లభిస్తుందన్నారు. భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన కొన్ని అభివృద్ధి పనులను ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. అలాగే మిగతా అభివృద్ధి పనులను త్వరిత గతిన పూర్తి చేసి వాటిని ప్రారంభించి భక్తులకు అందుబాటులోకి



తెస్తామని చెప్పారు. కాలి నడకన వచ్చే భక్తులకు దారిలో మరుగుదొడ్లను నిర్మించడానికి చర్యలు చేపట్టినట్లు తెలియజేశారు. అలాగే ఆలయ ప్రాంగణంలో ఉన్న కొన్ని గ్రామస్తుల నివాస భవనాలను దేవస్థానం తీసుకుందని వాటిని ఖాళీ చేయిస్తున్నామని భవనాలను కూల్చివేస్తామని దాంతో భక్తుల ప్రదక్షిణలు మరింత సులభతరం అవుతున్నాయని అన్నారు. భక్తులకు మెరుగైన వసతులు కల్పించేందుకు తీసుకోవాల్సిన చర్యలు పూర్తిస్థాయిలో అమలు చేసి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని ఎమ్మెల్యే సత్యానందరావు పేర్కొన్నారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం



మలికిపురం మార్చి 10 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మలికిపురం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మదర్ తెరిసా నర్సింగ్ కాలేజీ నందు జరిగిన కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ కె.నళిని,డాక్టర్ ఓగురి అలేఖ్య వివిధ సేవా రంగంలో ఉన్న అంగన్వాడిటీచర్,ఆశా వర్కర్.ఏ.ఎన్.ఎం. సీపర్,అంగన్వాడి ఆయా,ల ను మెమొంటో,శాలువాలు తో సత్కరించి.అంతర్జాతీయ మహిళ తన పాత్రను స్త్రీలను గౌరవించడం భారతదేశ సంప్రదాయము అన్ని రంగాల్లో స్త్రీలు ఎంతో ఉన్నతమైన స్థానాన్ని సంపాదించి తద్వారా సృష్టికి కారణమైన స్త్రీ లను అందరూ గౌరవించాలని ఎందరో స్త్రీలు వీర వనితలు దేశానికి ఎంతోసేవ చేశారని అటువంటి త్యాగమూర్తులను గుర్తు చేసుకుంటూ సేవా భావం కలిగిన రోటరీ సంస్థ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరిపించి బిఎస్సి నర్సింగ్ విద్యార్థులకు వ్యాచరచన ఆటలు పోటీలు నిర్వహించి బహుమతులను అందించి తద్వారా స్త్రీ విద్యాభ్యాసం చేయటం వల్ల తన కుటుంబానికి కలిగే ప్రయోజనాలను గురించి డాక్టర్ అలేఖ్య, డాక్టర్ నళిని తమ సందేశాన్ని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాలేజీ యాజమాన్యం విద్యార్థులు రోటరీ ప్రెసిడెంట్ ఝాన్సీ ని శాలువా తో సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రోటరీ ప్రెసిడెంట్ ఝాన్సీ,కార్యదర్శి మట్టా రవి,కోశాధికారి తోలేటి సతీష్,వైస్ ప్రెసిడెంట్ అల్లూరి



మదురాజు,రోటరీ క్లబ్ సభ్యులు రాపాక విజయరావు,డాక్టర్ గొల్ల జేసురత్నం,గెడ్డం తులసి భాస్కరరావు గెడ్డం ఫిలిప్ రాజు,బందెల సంపత్,సోమిశెట్టి మురళి,దొమ్మేటి జగదీప్,ఫాస్ట్ అసిస్టెంట్ గవర్నర్ నల్లి శివకుమార్,చంద్రమౌళి,కాలేజీ కరెస్పాండెంట్ అండ్ సెక్రెటరీ కడలి గిరి బుల్లెమ్మ,బాలకృష్ణ,కాలేజీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళా చైతన్యంతోనే సాధికారికత : ప్రొఫెసర్ వల్లి

మలికిపురం మార్చి 10 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

స్త్రీ,పురుష సమానత్వం గురించి హక్కులు,ఆదేశిక సూత్రాలు రాజ్యాంగంలో ఉన్నప్పటికీ వాటిని అమలు చేయడంలో ప్రభుత్వాలకు చిత్త శుద్ధి కరువైందని,స్త్రీలు చైతన్యవంతమై హక్కులు అమలు కోసం ఉద్యమించాలని ముఖ్య వక్త మానవ హక్కుల కార్యకర్త, అసోసియేట్ ప్రొఫెసర్ కె.వల్లి అన్నారు. అంబేద్కర్ సామాజిక భవనంలో మహిళా దినోత్సవ సందర్భంగా" బహుజన సమాజ్ పార్టీ, మానవ హక్కుల వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహిళా సదస్సు మాజీ సర్పంచ్ చింతా వెంకటరమణి అధ్యక్షతన జరిగింది.రాజకీయంగా,సామాజికంగా మహిళలు ఎప్పుడు అభివృద్ధి చెందారో,అప్పుడే నిజమైన సాధికారికత ఏర్పడుతుందని ఆమె





అన్నారు.స్త్రీలు రాజకీయంగా పదవులు పొందినప్పటికీ ఇంకా పురుషుల అధిపత్యంలోనే మెలగాల్సిన అవసరం ఏర్పడడం దురదృష్టకరమన్నారు.అసెంబ్లీ,పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ కోసం ఏర్పాటుచేసిన మహిళా బిల్లు అమలు కోసం ఉద్యమించాలన్నారు.సమాజ అభివృద్ధిలో స్త్రీ పాత్ర ప్రధానమైనదని,మహిళలు రాజకీయంగా చైతన్యవంతులు కావాలని మలికిపురం ఎం పి పి మెడిచర్ల వెంకట సత్యవాణి అన్నారు. దేశంలో మహిళలపై అఘాయిత్యాలు పెరగడం ఆందోళన చెందవలసిన అంశం అన్నారు.రాజ్యాంగం లో మహిళలకు అనేక హక్కులు కల్పించినప్పటికి వాటిని అందుకోవడం లో వెనకబడి ఉన్నారని పలువురు వక్తలు అబభిప్రాయపడ్డారు.లింగ సమానత్వం సాధిస్తామని ప్రతిజ్ఞ చేసారు.మహిళా పారిశుధ్య కార్మికులకు సన్మానం చేసారు.ఈ కార్యక్రమం లో మలికిపురం జెడ్ పి టీ సి సభ్యురాలు బళ్ల ప్రసన్నకుమారి,మలికిపురం సర్పంచ్ గెడ్డం రాజ్యలక్ష్మి, రిటైర్డ్ టీచర్ శెట్టిబత్తుల ఎలిజబెత్ రాణీ,సామాజిక కార్యకర్త బోనం రాజు,బి ఎస్ పి జిల్లా ఈ సి మెంబర్ బత్తుల లక్ష్మనరావు,జాన్ మోసే,ఆకుమర్తి భూషణం,జనిపల్లి నాని,హెచ్ ఆర్ ఎఫ్ రాష్ట్ర నాయకులు ఏడిద రాజేష్,ఆకుమర్తి రవి,మహ్మద్ ఇక్బాల్,ముత్యాల శ్రీనివాసరావు,నల్లి ప్రసాద్,పోలుకొండ స్రవంతి,గెడ్డం రేచల్ జ్యోతి,మోకా శ్రీనుబాబు,ఎ వీరలక్ష్మి,సి హెచ్ దుర్గ,ఎ పావని,సి హెచ్ ఉష,కుమార్ టి తదితరులు పాల్గొన్నారు.

# ఆరున్నర లక్షలకు పైగా విలువైన సొత్తు స్వాధీనం ఇద్దరు నిందితులు అరెస్టు



కాకినాడ, మార్చి 10 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి వారు మూడు పోలీస్ స్టేషన్ల పరిధిలో దొంగిలించిన 78 గ్రాముల బంగారు ఆభరణాలు, ఒక హీరో సిడి డీలక్స్ మోటార్ సైకిల్తో పాటు సుమారు ఆరున్నర లక్షలు విలువ చేసే చోరీ సొత్తును కాకినాడ ఇంద్రపాలెం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ చోరీకి సంబంధించిన ఘటనపై కాకినాడ డిఎస్పి మనీష్ దేవరాజ్ పాటిల్ సోమవారం ఇంద్రపాలెం పోలీస్ స్టేషన్లో విలేకరులతో సమావేశం నిర్వహించి సంబదిత వివరాలను వెల్లడించారు. కాకినాడ రూరల్ తూరంగి సత్య దేవ నగర్ ప్రాంతానికి చెందిన గంపల సతీష్, కిర్లంపూడి మండలం బూరుగుపూడి గ్రామానికి చెందిన పట్టిం వరప్రసాద్ అనే ఇద్దరు అనుమానితుల్ని అదుపులో తీసుకొని విచారించగా వారు ఇంద్రపాలెం పోలీస్ స్టేషన్లో రెండు దొంగతనాలు కేసుల్లోనూ, కరప, కాకినాడ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్లో జరిగిన దొంగతనం కేసుల్లో నిందితులుగా ఉన్నట్టు వెల్లడైందన్నారు. వీరిని కాకినాడ రూరల్ పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న బంగారు గొలుసు దొంగతనాలు, మెడలో బంగారు గొలుసులను దొంగిలించే వారిని పట్టుకునే చర్యలో భాగంగా చేస్తున్న తనిఖీల్లో సోమవారం ఉదయం కాకినాడ రూరల్ మండలంలోని ఇంద్రపాలెం గ్రామంలో ఉన్న ముసలమ్మ తల్లి గుడికి సమీపంలో ఇంద్రపాలెం ఎస్సై ఎం వీరబాబు వారి సిబ్బంది సహకారంతో వీరిని పట్టుకున్నామన్నారు. వారిని అదుపులో తీసుకొని పలు ప్రశ్నలు సంధించగా జరిగిన విషయాలను వారు చేసిన దొంగతనాలను బహిర్గత పరిచారని కాకినాడ డీఎస్పీ మనీష్ దేవరాజ్ పాటిల్ చెప్పారు. నిందితులు గంపల సతీష్, పట్టెం వరప్రసాద్లను కోర్టులో హాజరు పరచగా వారికి రిమాండ్ విధించినట్లు డిఎస్పి వెల్లడించారు. విలేకరుల సమావేశంలో కాకినాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ డిఎస్ చైతన్యకృష్ణ, కాకినాడ క్రైమ్ సీఐ వి కృష్ణ, ఇంద్రపాలెం ఎస్సై ఎం వీరబాబు, ఏఎస్ఐలు గోవిందు, పుల్లయ్య, పీసీలు తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 14న కళాకేంద్రంలో ఎడ్యుసమ్మిట్

## కెరీర్ కోర్సులు, స్కాలర్ షిప్స్‌పై అవగాహన
## ఎడ్యుకేటర్స్ ఇన్నోవేటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రామ్ కుమార్ రాందేవ్




రాజమహేంద్రవరం, మార్చి 10 (గోదావరి ప్రతినిధి) : విద్యకు సంబంధించి విద్యార్థులకు, తల్లిదండ్రులకు సంపూర్ణ అవగాహన కల్పించడానికి ఏప్రిల్ 14వ తేదీన స్థానిక శ్రీ వేంకటేశ్వర ఆనం కళాకేంద్రంలో ఎద్యు సమ్మిట్ ఏర్పాటుచేస్తున్నట్లు ఎద్యుకేటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రామ్ కుమార్ రాందేవ్ వెల్లడిరచారు. ఇందుకోసం రాష్ట్రంలోనే కాకుండా జాతీయ స్థాయిలో ఉన్న విద్యా వైజ్ఞానిక నిపుణులను ప్రతిష్టాత్మకమైన విద్యాసంస్థలను కూడా ఆహ్వానిస్తున్నట్టు చెప్పారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో రామ్ కుమార్ రాందేవ్ మాట్లాడుతూ ఆయా రంగాల్లో రాణిస్తున్న నిపుణులు, విద్యావంతుల మధ్య పరిచయం కల్పించడం, వారిని ఒక చోట చేర్చడం, వారిద్వారా విద్యార్థులకు సరైన మార్గనిర్దేశం చేయించడం కోసం తమ అసోసియేషన్ కృషి చేస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా ఏప్రిల్ 14వ తేదీన ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు సమ్మిట్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇది రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తున్నామన్నారు. ఎలాంటి ప్రవేశ రుసుం లేదని చెప్పారు. ఇంటర్మీడియట్‌లో ఏ ఏ కోర్సులు చదివితే ప్రయోజనం ఉంటుందనే విషయంపై 8,9,10, ఇంటర్మీడియట్ తరగతులు చదివే విద్యార్థులకు అవగాహన కల్పిస్తామని చెప్పారు. డిగ్రీలో ఎలాంటి కోర్సులు చేయాలి, తదుపరి ఉద్యోగ అవకాశాలు, తర్వాత విద్యను ఎలా కొనసాగించాలి, స్కాలర్ షిప్ ఇచ్చే విద్యాసంస్థలు, ఇలా అన్ని విషయాలపై అవగాహన కల్పించడం , ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్, ఇతర సాంకేతిక అంశాల్లో అవకాశాలు గురించి వివరించడం విద్యావకాశాలు, ఉద్యోగావకాశాలు మేళవించి ఏఏ కోర్సులు అందుబాటులో ఉన్నాయి వంటి విషయాలను వివరించడంతోపాటు సందేహాల నివృత్తి కూడా ఉంటుందని చెప్పారు. నూటికి నూరుశాతం స్కాలర్‌షిప్స్ ఇచ్చే సంస్థలు ఉన్నప్పటికీ వాటి గురించి అవగాహన లేకపోవడం వలన ఉపయోగించుకోలేని పరిస్థితి ఏర్పడిరదన్నారు. డిగ్రీ, తదుపరి చదువుల కోసం వేరే ప్రాంతాలకు 10వేల మంది విద్యార్థులు వెళుతున్నట్లు గణాంకాలు ఉన్నాయని, దీని బట్టి ఒక్కొక్క విద్యార్థికి సగటున లక్ష రూపాయల చొప్పున 100కోట్ల రూపాయలు తరలిపోతున్నాయని చెప్పారు. అందుకే అన్ని రకాల విద్యాసంస్థలను ఆహ్వానించి, ఇక్కడే బ్రాంచీలు పెట్టే విధంగా ఇక్కడే అడ్మిషన్స్ జరిపేలా చూడాలని సంకల్పించి ఎద్యు సమ్మిట్ చేస్తున్నట్లు తెలిపారు. ఐఐటి, ఇంజనీరింగ్ చేస్తేనే ఉపాధి కల్గుతుందని, ఎక్కువ డబ్బులు వస్తాయని చాలామంది భావించి ఆదిశగానే వెళుతున్నారని చెబుతూ, డిగ్రీ చదివినవాళ్లు కూడా ఎక్కువ వేతనం పొందే అవకాశం ఉందన్నారు. ఈ ప్రాంతంలో ఉన్న విద్యార్థులు, విద్యపై మక్కువ గమనించి ఎద్యుకేషన్ హబ్‌గా రాజమండ్రిని మార్చడానికి ఈ సమ్మిట్ దోహదం చేస్తుందని చెప్పారు. ఈ అవకాశాన్ని రాజమండ్రి, పరిసర గ్రామాల్లోని విద్యార్థులు, తల్లిదండ్రులు వినియోగించుకోవాలని ఆయన కోరారు. లెర్నింగ్ స్కూర్ల డైరెక్టర్ సత్యకృష్ణ, లెట్ ఎద్యుకేట్ కన్సల్టెన్సీ డైరెక్టర్ తేజ, అలేఖ్య సమావేశంలో పాల్గొన్నారు.

# ఘనంగా ధరణి మోటార్స్ ప్రారంభోత్సవం.



ఏలూరు, మార్చి 10 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఏలూరు నగరంలో స్థానిక మినీ బైపాస్ పోస్టల్ కాలనీ లో పియాగో మోటార్స్ పశ్చిమగోదావరి జిల్లా డీలర్ ధరణి మోటార్స్ పియాగో ఆటో షోరూం ను పియాగో రీజనల్ మేనేజర్ అనిల్ కుమార్, ఇండస్ ల్యాండ్ బ్యాంకు ఏరియా మేనేజర్ బాలాజీ, మేనేజింగ్ డైరెక్టర్ తిరుపతిరావు మరియు రాజశేఖర్ చేతులమీదుగా ధరణి మోటార్స్ షోరూం ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పియాగో మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ రీజనల్ మేనేజర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ ఏలూరులో అందుబాటులో కస్టమర్ల సేల్స్ మరియుసర్వీస్ కే అధిక ప్రాధాన్యత ఇస్తూ ధరణి మోటార్స్ ను ప్రారంభించడం జరిగిందని తెలియజేశారు. ఏలూరు నగరంలో ఆటో డ్రైవర్లు తమ వ్యాపార అభివృద్ధికి సహకరించాలని మేనేజింగ్ డైరెక్టర్ తిరుపతిరావు మరియు రాజశేఖర్ తెలియజేశారు. పియాగో మోటార్స్ అసిస్టెంట్ మేనేజర్ మణికంఠ, ఆటో డ్రైవర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కోరిన కోర్కెలుతీర్చే తల్లి... శ్యామలాంబ

**ఈ ఏడాది కూడా ఘనంగా ఉత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు**

**మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, గుడి ఉత్సవ కమిటీ చైర్మన్ కడియాల వీరభద్రరావు**

**ఘనంగా సోమాలమ్మ ఉగాది ఉత్సవాలకు రాటమహూర్తం**



రాజమహేంద్రవరం, మార్చి 10 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

కోరిన కోర్కెలుతీర్చే కల్పవల్లిగా రాజమండ్రి సోమాలమ్మ తల్లి పూజలు అందుకుంటుందని మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు అన్నారు. స్థానిక కొత్తపేటలోని శ్యామలాంబ (సోమాలమ్మ) అమ్మవారి ఉగాది జాతర మహోత్సవాలకు నాందిగా సోమవారం రాట ముహూర్తం జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఆదిరెడ్డి అప్పారావు శ్యామలాంబ (సోమాలమ్మ) అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ చైర్మన్ కడియాల వీరభద్రరావు, కమిటీ సభ్యులు పిల్లి శ్యామ్ కుమార్, అట్టాడ రవి, కర్రి సతీష్, రౌతు వాసు, పాలిక సతీష్ ఆయనకు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు మాట్లాడుతూ రాజమండ్రి సమీప గ్రామాల ప్రజలకు శ్యామలాంబ (సోమాలమ్మ) అమ్మవారిపై భక్తి విశ్వాసాలు ఉన్నాయని, అమ్మవారిని దర్శించుకుంటే సకల శుభాలు, సౌభాగ్యాలు కలుగుతాయని భక్తుల నమ్మకమని పేర్కొన్నారు. ఏటా కొత్త అమావాస్య, ఉగాది రోజున వేలాదిమంది భక్తులు అమ్మవారిని దర్శించుకుంటారని చెప్పారు. ఇక్కడ అన్నదానం భారీ స్థాయిలో చేస్తారని, ఒక ఏడాదికి మించి మరో ఏడాది ఘనంగా అన్నదానం జరుగుతుందని గుర్తు చేశారు. ఈ ఏడాది కూడా ఉత్సవాలు ఘనంగా నిర్వహించడానికి ఆలయ కమిటీ తరుపున కడియాల వీరభద్రరావు సారధ్యంలో భారీ ఏర్పాట్లు చేస్తున్నారని, ఈ రోజు రాట ముహూర్తం జరిగిందని చెప్పారు. శెట్టిబలిజ సామాజిక వర్గానికి చెందిన ప్రముఖులు ఈ ఆలయ నిర్వహణ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తారని అభినందించారు. ఆలయ అభివృద్ధికి, ఉత్సవాల నిర్వహణకు తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని ఆదిరెడ్డి అప్పారావు హామీ ఇచ్చారు. ఉత్సవ కమిటీ చైర్మన్ కడియాల వీరభద్రరావు, గ్రేడ్ 1 కార్యనిర్వాహణాధికారిణి సిహెచ్‌వి లక్ష్మిలు మాట్లాడుతూ ఈ ఏడాది కూడా ఘనంగా ఉత్సవాలు నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ నెల 14వ తేదీ నుంచి ఉత్సవాలు ప్రారంభమవుతాయని తెలిపారు. ఏప్రిల్ 2న అమ్మ వారి ఊరేగింపు, ఉగాది సందర్భంగా 28, 29, 30 తేదీల్లో ప్రత్యేక పూజలు జరుగుతాయని తెలిపారు. ఏప్రిల్ 6న భక్తులకు భారీ అన్నదానం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఛాంబర్ మాజీ అధ్యక్షులు దొండపాటి సత్యంబాబు, టిడిపి నాయకులు మజ్జి రాంబాబు, రెడ్డి రాజు, బుడ్డిగ రాధా,మాలే విజయలక్ష్మి, కంటిపూడి శ్రీను, చెల్లుబోయిన సూర్యనారాయణ మూర్తి, రుంకాని విజయ్, దాస్యం ప్రసాద్, చిన్న రాజు, కర్రి సూర్య నాయుడు, బోను ఈశ్వరి, జనసేన పార్టీ రాజమండ్రి అధ్యక్షులు వై శ్రీను, జిల్లా కార్యదర్శి జమ్మి సత్యనారాయణ నరాల రమణమూర్తి, నరాల సుబ్రహ్మణ్యం, కడియాల శ్రీనివాస్ (వాసు), కడియాల శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారత టిడిపితోనే సాధ్యం.

**-బడ్జెట్ లో మహిళా శిశు సంక్షేమానికి అగ్ర తాంబూలం.**

**-రూ.4332 కోట్ల కేటాయింపుతో మహిళలకు ప్రాధాన్యం ఇచ్చిన కూటమి సర్కార్.**

**-ఎమ్మెల్యే సత్యానందరావు**



కొత్తపేట, మార్చి 10 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

మహిళా సాధికారత తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. కొత్తపేట మండలం వాడపాలెం కార్యాలయం వద్ద ఎమ్మెల్యే పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి మహిళలకు అండగా ఆనాడు అన్న నందమూరి తారక రామారావు నిలబడితే నేడు ఆడపడుచులకు అండగా నారా చంద్రబాబు నాయుడు ఉన్నారని పేర్కొన్నారు. మహిళలకు ఆర్థిక స్వావలంబన కోసం డ్వాక్రాతో చంద్రబాబు నాయుడు కృషిచేశారని కొనియాడారు. ఆనాడు చంద్రబాబు ఏర్పాటు చేసిన డ్వాక్రాతో మహిళల స్థితిగతుల్లో మార్పులు వచ్చాయని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల సంక్షేమం కోసం ప్రత్యేక పథకాలను అమలు చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారన్నారు. 2025-26 బడ్జెట్ లో మహిళా శిశు సంక్షేమం కోసం రూ.4332 కోట్ల రూపాయలు కేటాయించి వారికి అండగా నిలిచామని తెలిపారు. గత వైసీపీ పాలనలో మహిళలపై అఘాయిత్యాలు, అరాచకాలు ఎక్కువ జరిగాయి తప్ప మహిళల రక్షణ కోసం చర్యలు లేవని అన్నారు. మహిళల రక్షణ కోసం కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకున్నట్టు, మహిళలు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు వీలుగా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే సత్యానందరావు పేర్కొన్నారు.

# రాయచోటి ఘటనలో ఎస్ఐని సస్పెండ్ చేయాలి

**హిందువులపై అక్రమంగా పెట్టిన కేసులు ఉపసంహించాలి**

**విహెచ్‌పి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ %-% కలెక్టరేట్‌లో వినతిపత్రం అందజేత**





రాజమహేంద్రవరం, మార్చి 10 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

అన్నమయ్య జిల్లా రాయచోటి సంఘటనలో స్థానిక ఎస్ఐ తప్పుడు కేసులు బనాయించడం తగదని విశ్వహిందూ పరిషత్ జిల్లా శాఖ పేర్కొంది. ఎస్ఐ సక్రమంగా విధులు నిర్వర్తించకపోవడం దారుణమని పేర్కొంది. బాధిత హిందువులపై హిందూ సంస్థలపై పెట్టిన అక్రమ కేసులు ఉపసంహరించుకోవాలని, తప్పుడు కేసులు పెట్టిన ఎస్ఐని వెంటనే సస్పెండ్ చేయాలని, ఉత్సవంపై దాడి చేసిన వారిని గుర్తించి, తక్షణం చర్యలు తీసుకోవాలని కోరింది. ఈమేరకు సోమవారం ఉదయం రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రిని ఉద్దేశించిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అందజేసింది. తొలుత స్థానిక కోటిపల్లి బస్టాండ్ సెంటర్ నుంచి బైక్ ర్యాలీగా బయలుదేరి కలెక్టరు కార్యాలయానికి చేరుకున్నారు. రాధామనోహర్ దాస్ స్వామిజి, విశ్వహిందూ పరిషత్ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు సత్తి గోవిందరెడ్డి, కార్యవర్గ సభ్యులు గనిరాజు, అనంత్, గీత, వెంకట్, ప్రదీప్, వర్మ, విశ్వహిందూ పరిషత్ కొవ్వూరు జిల్లా కార్యదర్శి గంగాధరం, రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ విభాగ్ సహకార్యవాహ కామవరపు మోహన్ కృష్ణ, విభాగ్ కార్యకారిణి సభ్యులు వాద్రేవు మాణిక్యాలరావు, సమరతసేవ ఫౌండేషన్ జిల్లా ధర్మప్రచారక్ కర్రి శ్రీనివాస్, బిజెపి జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు. దాదాపు 300 మంది హాజరయ్యారు. రాయచోటిలో మార్చి 4వ తేదీన జరిగిన వీరభద్ర స్వామి ఆలయ పార్వేటి ఉత్సవం సందర్భంగా భక్తులు ఊరేగింపు చేస్తుండగా ముస్లింలు హిందువులపై దాడి చేశారని, ఈ దాడిని అదుపుచేయడంలో పోలీసులు విఫలమవడమే కాకుండా, పక్షపాతధోరణితో హిందువులపైనే అమానుషంగా లారీదార్జిచేసి వారిని తీవ్రంగా గాయపరిచి , అక్రమ కేసులు బనాయించారని విహెచ్‌పి నాయకులు ఆందోళన వ్యక్తంచేసారు. ఈ మేరకు కలెక్టర్‌కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.

# ఆడుదాం ఆంధ్ర అవినీతిపై ఎంక్వైరీ కమిటీ వేయాలి

## అసెంబ్లీలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



రాజమహేంద్రవరం, మార్చి 10 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

గత వెసిపి పాలనలో ఆడుదాం ఆంధ్ర అంటూ రూ.120 కోట్ల అవినీతికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కోరారు. సోమవారం అసెంబ్లీలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర అవినీతిపై ఎంక్వైరీ కమిటీ వేసి అసలు దోషులు ఎవరనేది నిగ్గు తేల్చాల్సిన అవసరం ఉందని అన్నారు. గత ఎన్నికల ముందు వైసీపీ అధ్యక్షుడు, అప్పటి సీఎం జగన్ ఆడుదాం ఆంధ్ర అంటూ యువత జీవితాలతో చక్కగా ఆడుకున్నారని విమర్శించారు. ఆడుదాం ఆంధ్ర పేరుతో రూ120 కోట్లు వెనకేసుకున్నారని ఆరోపించారు. అప్పటి క్రీడల మంత్రి ఆర్‌కె రోజా, శాప్ చైర్మన్ సిద్ధార్థ రెడ్డి, తాడేపల్లి పెద్దలు కలిసి కోట్లు కొల్లగొట్టారని ధ్వజమెత్తారు. 120 మందిని బ్రాండ్ అంబాసిడర్లుగా నియమించారని, అసలు వారెవరు, ఎక్కడుంటారు, వారిపై వైసీపీ నేతలకు అంత ప్రేమ ఎందుకు, పారితోషికం ఎంత ఇచ్చారనేది కూడా తేల్చలని డిమాండ్ చేశారు. స్పోర్ట్సు కిట్లు ఎన్ని కొన్నారు, అవి ఎక్కడ ఉన్నాయి, పేమెంటు ఎంత చేశారు? ఆ కిట్లు ఏమయ్యాయి అనేది కూడా నిగ్గు తేల్చాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ క్రీడల మంత్రి విజ్ఞప్తి చేశారు. ఆడుదాం ఆంధ్ర పేరుతో ప్రజల సొమ్మును కొల్లగొట్టిన వారందరిని వదల కూడదని అందుకే ఎంక్వైరీ కమిటీ వేస్తే అన్ని తేలుతాయని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సూచించారు.

# యువత పోరు పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా యువజన విభాగం అధ్యక్షులు పిల్లి సూర్యప్రకాష్.




రాజమహేంద్రవరం, మార్చి 10 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

రావులపాలెం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద జరిగిన మీడియా సమావేశంలో రామచంద్రపురం నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ అంబేద్కర్ కోనసీమ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు పిల్లి సూర్య ప్రకాష్, కొత్తపేట నియోజకవర్గం ముఖ్య నాయకులు, యువతతో కలిసి యువత పోరు పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సూర్య ప్రకాష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మార్చి 12వ తేదీన యువత పోరు అనే కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగిందని, ఆ కార్యక్రమానికి అందరూ వచ్చి జయప్రదం చేయాలని కోరారు.

రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలు అరికట్టేందుకు మేధావులు మౌనం విడాలని ఆయన అన్నారు, వైసిపి ప్రభుత్వ హయాంలో వేల కోట్ల రూపాయల నిధులతో 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలు నిర్మిస్తే వాటిని ముఖ్యమంత్రి చంద్రబాబు, వారి అనుచరులకు తక్కువ రేటుకు కట్టబెట్టేందుకు చూస్తున్నారని తీవ్రంగా ధ్వజమెత్తారు. రాష్ట్రంలో పేద విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్, విద్యా దీవెన, వసతి దీవెన నిధులను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వ విధానాల వల్ల పేద విద్యార్థులు చదువును కొనసాగించలేక పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితులను ప్రశ్నించేందుకు రాష్ట్రంలో మేధావులు మౌనం వీడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట నియోజకవర్గ ముఖ్య నాయకులు, యువజన విభాగం అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం దృష్టికి కొల్లేరు సమస్య



**ఏలూరు, మార్చి 10 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)** కొల్లేరు ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు సోమవారం జరిగిన పార్లమెంటు సమావేశాల సందర్భంగా లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాకు నివేదిక సమర్పించారు. కొల్లేరు వన్యప్రాణుల అభయారణ్యంతో ఈ ప్రాంతంలో నివసిస్తున్న లక్షలాది మంది ప్రజల జీవితాలు, జీవనోపాధి ఆధారపడి ఉందని, రెండు పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలో విస్తరించి ఉందని, దాదాపు 4 నుండి 5 లక్షల మంది ప్రజలు ఇక్కడ నివసిస్తున్నారని ఎంపీ మహేష్ కుమార్ తన నివేదికలో పేర్కొన్నారు. ఇక్కడి ప్రజలు ఆక్వాకల్చర్‌పై ఆధారపడి ఉన్నారని, తరచుగా ఈ ప్రాంతంలో తలెత్తే ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటలు మునిగిపోయి, ప్రజల ఆర్థికంగా నష్టాలు చవిచూశారని స్పీకర్ కు ఎంపీ మహేష్ కుమార్ వివరించారు. 1975లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు చేపల తొట్టెల ఏర్పాటు ద్వారా 144 మత్స్యకారుల సొసైటీల స్థాపనకు అనుమతి ఇచ్చి, స్థానిక ప్రజలను ఆక్వాకల్చర్ వైపు మళ్లేలా చేసి జీవనోపాధి అభివృద్ధికి కేంద్రంగా కొల్లేరును నిలబెట్టిందని ఎంపీ నివేదికలో స్పష్టం చేశారు. 1999 సంవత్సరంలో, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ ప్రాంతంలోని సుమారు 77,000 ఎకరాలను వన్యప్రాణుల అభయారణ్యంగా ప్రకటించడంతో ఇక్కడి ప్రజల జీవనోపాధిపై తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపిందని ఎంపీ స్పీకర్ దృష్టికి తీసుకెళ్లారు. వన్యప్రాణుల అభయారణ్యంగా గుర్తించబడిన ప్రాంతంలో పాఠశాలలు, కళాశాలలు, శ్మశాన వాటికలు, రహదారి విస్తరణలు, దేవాలయాలు మరియు తాగునీటి వనరులతో సహా అవసరమైన కమ్యూనిటీ మౌలిక సదుపాయాల కోసం స్థలం అందుబాటులో లేకుండా పోయిందని, దీంతో పాటు ఇక్కడికి నిర్వాసితులు వలసబాట పట్టాల్సిన దుస్థితికి దారితీసిందని ఎంపీ పేర్కొన్నారు. ఈ సమస్యను అధిగమించడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అభయారణ్యం నుండి ప్రైవేట్ జిరాయతి భూములు, అసైన్డ్ భూములను తొలగించాలని కోరుతూ రాష్ట్ర శాసనసభలో ఆమోదించిన రెండు తీర్మానాలను జాతీయ వన్యప్రాణి బోర్డు సమీక్షించి, బాధిత రైతులకు అనుకూలంగా నిర్ణయం తీసుకుందని ఎంపీ తెలిపారు. వారి జీవనోపాధిని కాపాడేందుకు అభయారణ్యం నుండి సుమారు 22,000 ఎకరాలను మినహాయించడాన్ని ఆమోదించిందని, 2019 భీమవరం ఎన్నికల ప్రచారంలో స్థానిక ప్రజలు ఈ క్లిష్ట సమస్యను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దృష్టికి తీసుకెళ్లగా, సానుకూలమైన హామీ ఇచ్చారని ఎంపీ గుర్తు చేశారు. అయితే ఇప్పటికీ సమస్య అపరిష్కృతంగానే ఉందని, దీని ఫలితంగా ఇక్కడి ప్రజలు నిరంతర న్యాయ పోరాటాలు చేస్తున్నారని, ఆక్వాకల్చర్ ఉత్పత్తిలో క్షీణత వల్ల రాష్ట్ర ఆదాయం తగ్గిందని, సమస్యను పరిష్కరించడంలో సుదీర్ఘ జాప్యం వల్ల ఈ ప్రాంత ప్రజలకు అపారమైన ఆర్థిక ఇబ్బందులు, న్యాయపరమైన చిక్కులు, అనిశ్చితి ఏర్పడిందని, ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని, కొల్లేరు ప్రాంత రైతులు, ఇక్కడి ప్రజలకు న్యాయం జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని ఎంపీ మహేష్ కుమార్ తన నివేదికలో స్పీకర్ కు విన్నవించారు.

## ఐ. టి. డి.ఏ గ్రీవెన్స్ కార్యక్రమంలో

# 116 సమస్యల ధరఖాస్తుల స్వీకరణ

రంపచోడవరం, మార్చి 10 (గోదావరి విలేఖరి):-



ఏజెన్సీలిలోని మారుమూల గ్రామాలకు సంబంధించిన సమస్యల దరఖాస్తులు వ్యక్తిగతమునకు సంబంధించిన సమస్యల దరఖాస్తులను స్వీకరించి కొన్ని సమస్యలు వెంటనే పరిష్కరించి మరికొన్ని సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను పరిష్కార మార్గాల అన్వేషించి సమస్యలు పరిష్కారం కొరకు సంబంధిత అధికారులకు పంపడం జరుగుతుందని రంపచోడవరము ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఐటిడిఎ సమావేశపు హాలులో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో ప్రజా సమస్యల పరిష్కార వేదిక(గ్రీవెన్స్) కార్యక్రమం రంపచోడవరం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం, రంపచోడవరం సబ్ కలెక్టర్ కెఆర్.కల్పశ్రీ, ఐటీడీఏ ఏపీవో జనరల్ డివిఎన్వి రమణ నిర్వహించారు. ఈసందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ కట్టా సింహాచలం మాట్లాడుతూ ఈవారం 116 దరఖాస్తులు రావడం జరిగిందని ఆయన తెలిపారు. వివిధ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు పూర్తిస్థాయిలో పరిశీలించి దరఖాస్తుదారుల అర్హతలను బట్టి సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వై రామవరం మండలం కానీవాడ పంచాయతీలోని 83 మంది రబ్బర్ రైతులకు రబ్బరు ప్రాసెసింగ్ యూనిట్లు మంజూరు చేయాలని, జాజి వలస గ్రామం నుండి పెద్దలోవ గ్రామ వరకు రెండు కిలోమీటర్లకు బీటీ రోడ్డు ఏర్పాటు చేయాలని అదేవిధంగా కానీవాడ గ్రామం నుండి జిటి మామిడి గ్రామం వరకు ఆరు కిలోమీటర్లకు సీసీ రోడ్డు ఏర్పాటు చేయాలని, కానివాడ గ్రామంలోని పక్కా స్కూల్ భవనం ఏర్పాటు చేయాలని కానివాడ పంచాయతీ సర్పంచ్ పల్లాల శిల్పారాణి దరఖాస్తు సమర్పించారు. వై.రామవరం మండలం ఎగువ ప్రాంతంలోని బొడ్డగంటి పంచాయతీని మంగంపాడు 15 గ్రామాలకు, డొంకరాయి 8 గ్రామాలకు, బోడ్డగండి 12 గ్రామాలకు మూడు పంచాయతీలుగా ఏర్పాటు చేయాలని అదేవిధంగా మంగంపాడు గ్రామంలోని వీధులకు డ్రైనేజీ సౌకర్యం ఏర్పాటు చేయాలని సరంకోట అబ్బాయి రెడ్డి దరఖాస్తు సమర్పించారు, పోలవరం ప్రాజెక్టు ముంపునకు గురైన దేవీ పట్టణ మండలం మడిపల్లి గ్రామంలోని సుమారు 12 ఎకరాలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ద్వారా ల్యాండ్ టు ల్యాండ్ మంజూరు చేయాలని ముర్ల సూర్యవతి దరఖాస్తు సమర్పించారు. మారేడుమిల్లి మండలంలోని మారేడుమిల్లి గ్రామం నుండి చింతలపూడి గ్రామం వరకు సుమారు 12 కిలోమీటర్లకు ప్రారంభించిన రోడ్డు పనులు మధ్యలో ఆపివేయడం జరిగిందని వెంటనే రోడ్డు ప్రనులు ప్రారంభించి రోడ్డు పూర్తి చేయాలని అదేవిధంగా పందిరి మామిడి కోట గ్రామంలోని ఇంటింటికి త్రాగునీటి కుళాయిలు ఏర్పాటు చేయాలని రేవుల జానకి రెడ్డి, రేవుల కృష్ణారెడ్డి దరఖాస్తు సమర్పించారు. ఏజెన్సీలోని దీర్ఘకాలం నుండి పెండింగ్ లో ఉన్న డిఎల్ఎఫ్సి కేసులు సత్వరం పరిష్కరించాలని జిల్లా వాల్మీకి సంఘ అధ్యక్షులు గొర్లె. చిన్న నారాయణరావు,గొర్లె రాజబాబు, కొక్కుల నాని బాబు, డి.రాంబాబు తదితరులు దరఖాస్తు సమర్పించారు. ఈకార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ యం. రుక్మాండయ్య, రంపచోడవరం పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ షరీఫ్, ఎడియం%డ%హెచ్ఓ జి.శిరీష, ఏజెన్సీ డీఈవో వై.మల్లేశ్వరరావు, డిఎల్డిఓ కె. కోటేశ్వరరావు,ఏరియా ఆసుపత్రి ఆర్ఎం డాక్టర్ వెంకట ఇందిర, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఐ. శ్రీనివాసరావు,సుబ్బయ్య, గాబ్రియేలు, రవికుమార్, తాసిల్దార్ పి.రామకృష్ణ, ఎంపీడీవో యస్.శ్రీనివాసరావు దొర, డిప్యూటీ తాసిల్దార్లు శ్రీధర్,స్వామి, రవీంద్రబాబు, స్వామి, త్రిమూర్తులు, పిఏఓ ఎల్.రాంబాబు, ఏడిఏ సిహెచ్ కెవి చౌదరి,ఉపాధి హామీ పథకం ఎపిడి జి. శ్రీనివాస రావు, వెలుగు ఏపీడి దేగలయ్య, ఏఎస్ఓ,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, మల్లికార్జునరావు,సాయి సతీష్, పి.వెంకటరమణ, చైతన్య, డిప్యూటీ సర్వే ఆఫ్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్, డిడి ఆఫీస్ సూపర్డెంట్ బి.కిషోర్, తదితరులు పాల్గొన్నారు,

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అధికారులు కృషి చేయాలి.

## అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి



**ఏలూరు, మార్చి 10 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో జరిగిన జిల్లాస్థాయి పిజిఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తోపాటు జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, డిఆర్వో వి. విశ్వేశ్వరరావు,ఆర్డివో అచ్యుత అంబరీష్, డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె. భాస్కర్ లతో కలిసి అర్జీలు స్వీకరించారు. జిల్లాలో ఆయా ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అందిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించి నాణ్యతగల ఎండార్స్ మెంట్ అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా శాఖాధికారులు వారి శాఖలకు సంబంధించిన అర్జీలను క్షుణంగా పరిశీలించి తమ సిబ్బందితో నిర్ణీత గడువులోగా త్వరితగతిన పరిష్కరించేలా చర్యలుతీసుకోవాలని తెలిపారు. జిల్లాలోని అందరూ మండల ప్రత్యేక అధికారులు ఆయా మండలాల్లో పి-4 సర్వే, ఎంఎస్ఎంఎ సర్వే పురోగతిని కూడా పర్యవేక్షించాలన్నారు. మూడవ శనివారం ఆయా కార్యాలయాల్లో స్వచ్ఛ-ఆంధ్ర , స్వచ్ఛ-దివాస్ కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేయాలన్నారు.

**అందిన అర్జీలలో కొన్ని..**

జంగారెడ్డిగూడెం మండల గురువాయిగూడం కు చెందిన వామిశెట్టి రమేష్ తమ భూమిని నిషేధితజాబితా నుండి తొలగించి క్రమబద్ధీకరించాలని కోరారు. ముసునూరు మండలం గోపవరం కు చెందిన కొయ్యూరి తిరుపతమ్మ అర్జీనిస్తూ తమ భూమిని ఆన్ లైన్ చేసి పాస్ పుస్తకం ఇప్పించాలని కోరారు. ఏలూరు లంకపేటకు చెందిన అముజూరి సింహాచలం అర్జీనిస్తూ తనకు పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. జంగారెడ్డిగూడెం మండలం ఘంటావారిగూడెం కు చెందిన కలపాల కృష్ణమూర్తి అర్జీనిస్తూ తమ తండ్రి ఇచ్చిన భూమిని తమ అన్నదమ్ముల ముగ్గురికి సమానంగా ఆన్ లైన్ చేయించి తహశీల్దారు వారి ద్వారా పట్టాఇప్పించాలని కోరారు. లింగపాలెంకు చెందిన తగరం అన్నపూర్ణమ్మ అర్జీనిస్తూ తమ వ్యవసాయ బోరు బావి పూర్తిగా పోయి ఉపయోగం లేనందున ఎస్సీ కార్పోరేషన్ ద్వారా బోరుబావి మంజూరు చేయాలని కోరారు. లింగపాలెం కు చెందిన తగరం దాసు అర్జీనిస్తూ తాము నివశిస్తున్న నివేశన స్థలంకు సంబంధించి రెవిన్యూ రికార్డులో ఆన్ లైన్లో నమోదు చేయాలని కోరారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే ఆశయ సాధన కోసం కృషి చేయాలి



**మలికిపురం మార్చి 10 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)** ప్రముఖ సంఘ సంస్కర్తరాలు మహిళా విద్యాభివృద్ధికి హక్కులు కోసం కృషి చేసిన తొలి తరం మహిళా ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే వర్ధంతి కార్యక్రమము మల్కిపురం పూలే అంబేద్కర్ భవనంలో బహుజన సమన్వయ సమాఖ్య అధ్యక్షుడు గెద్దం తులసి భాస్కర్ రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది దేవ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మహిళ ల విద్య కోసం ఎన్నో నిందలు అవమానాలు పొంది మహిళలను విద్యావంతులుగా చేయాలని తపనతో సంకల్పంతో ముందుకు సాగిన సావిత్రిబాయి పూలే ని ఎప్పటికీ మర్చిపోలేము అని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయులు కె.స్వాతి,సిహెచ్ జ్ఞానేశ్వరి,ఎం. రవిచంద్ర,దళిత నాయకులు,గెడ్డం ఫిలిప్ రాజు,నల్లి శివకుమార్,దొండపాటి చంద్రమోహన్,నల్లి,బుజ్జి బాబు,తాడి వర్మ,బుగ్గి రవికుమార్ పాల్గొన్నారు.

## బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్ధిగా సోము వీర్రాజు

# ఎంపిక హర్షనీయం...

### యు వెంకటేశ్వరరావు ఆత్రేయపురం బిజెపి మండలాధ్యక్షుడు.





**ఆత్రేయపురం మార్చి 10 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా సోమువీర్రాజుని ప్రకటించడం ఎంతో హర్షణీయమని ఆత్రేయపురం మండల బిజెపి అధ్యక్షుడు యు వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ బీజేపీ మాజీ అధ్యక్షులు, జాతీయ కార్యవర్గ సభ్యులైన సోము వీర్రాజుని బీజేపీ జాతీయ అధిష్టానం ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించడంతో ఆత్రేయపురం మండలంలో భాజపా శ్రేణులు, ఆయన అభిమానులు హర్షంవ్యక్తం చేశారని తెలిపారు. సామాన్య రైతు కుటుంబంలో పుట్టి, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ నుండి, బిజెపి పార్టీకి వచ్చి సుమారు 45 సంవత్సరాలుగా పార్టీకి ఎనలేని సేవల్ని అందించిన ప్రజా సేవకులు సోము వీర్రాజు అన్నారు. రాష్ట్ర యువమోర్చా కార్యదర్శి కాలాబత్తుల చిన్నారి మాట్లాడుతూ డైనమిక్ లీడర్ గా పేరుపొందిన సోము వీర్రాజు క్రమశిక్షణ, నిబద్ధతతో నమ్మిన సిద్ధాంతం కోసం, దశాబ్దాలపాటు జాతీయవాద ఆలోచనతో పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం అలుపెరుగని కృషి చేసారన్నారు. నడుంపల్లి సుబ్బరాజు మాట్లాడుతూ పార్టీ బలోపేతం కొరకు మాలాంటి ఎంతోమంది కార్యకర్తలను తయారు చేసిన ఆయన చేసిన కృషికి దక్కిన గౌరవంగా భావిస్తున్నామని ఆనందం వ్యక్తం చేశారు. బీజేపీ పార్టీ కోసం పాటుపడిన కార్యకర్తలకు పార్టీలో తగిన ప్రాధాన్యత ఉంటుందని అందుకు ఇదే నిదర్శనమన్నారు సామాన్య రైతు కుటుంబలో పుట్టిన ఉభయ గోదావరి జిల్లాల ముద్దు బిడ్డ సోము గతంలో శాసనమండలి సభ్యులుగా, ఏపీ బీజేపీ అధ్యక్షులుగా పార్టీకి ప్రజలకు అనేక సేవల్ని అందించి సామాన్య కార్యకర్తగా ఎదిగినవైనం అందరికి ఆదర్శంగా నిలిచారన్నారు. సోమవారం నాడు శాసనమండలికి ఎంపిక చేయడంపట్ల మండలంలోని బిజెపి సీనియర్ నాయకులు నడుంపల్లి సుబ్బరాజు, సిష్ట కుటుంబరావు, వానపల్లి శేషగిరిరావు, తాడాల సుబ్రమణ్యం(పండు), కాలాబత్తుల చిన్నారి, యజ్ఞవరపు అప్పారావు, నరుకుల వీరభద్రం, జి రాంబాబు, చేకూరి రమేష్ వర్మ, మద్దూరి నిర్మల్ కుమార్, పిటక సత్యనారాయణ తదితరులు హర్షం వ్యక్తం చేశారు. సామాన్య కార్యకర్తను గుర్తించిన పార్టీ నాయకత్వంకు ప్రధాని నరేంద్ర మోడీకి, కేంద్రహోంమంత్రి అమిత్ షా కి, జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డాకు, ఎన్డియే కూటమి ఐదు ఎమ్మెల్సీ స్థానాల్లో ఒక స్థానం బీజేపీకి కేటాయించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు మండల అధ్యక్షుడు వెంకటేశ్వరరావు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## రవిచంద్రకు మంత్రి లోకేష్ అభినందనలు



**అమరావతి మార్చి 10 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)** శాసనసభ్యుల కోటానుంచి టిడిపి తరఫున ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపికైన టిడిపి సీనియర్ నేత బీద రవిచంద్ర సోమవారం మర్యాద పూర్వకంగా మంత్రి లోకేష్ ను కలిశారు. ప్రజాసమస్యలను శాసన మండలి దృష్టికి తెచ్చి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా రవిచంద్రకు లోకేష్ అభినందనలు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో మాజీ ఎమ్మెల్సీ మంతెన సత్యనారాయణ రాజు కూడా ఉన్నారు.

తెలుగురాష్ట్రం దినపత్రిక
SPORTS NEWS
https://epaper.teluguraastram.com
అమలాపురం
మార్చి 11,
మంగళవారం 2025


# అతడి ముఖంలో అరుదైన చిరునవ్వు..

## తనదైన వ్యూహాలతో జట్టును నడిపించిన గంభీర్




**దుబాయ్ : సుదీర్ఘకాలం తరువాత టీమ్ఇండియా ప్రతిష్ఠాత్మక ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచి మరోసారి తన సత్తా చాటింది. ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్‌లో న్యూజిలాండ్‌పై నాలుగు వికెట్ల తేడాతో చిరస్మరణీయ విజయం సాధించింది. ఇక హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌కు ఈ విజయం ఎంతో ప్రత్యేకం. కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత మిశ్రమ ఫలితాలతో విమర్శలు ఎదుర్కొన్న అతడు.. ఈ ఐసీసీ ట్రోఫీ విజయంతో వాటన్నింటికీ సమాధానమిచ్చాడు. తన హయాంలో తొలిసారి ఐసీసీ ట్రోఫీని టీమ్ఇండియాకు అందించాడు.**

ద్రవిడ్ అనంతరం భారత హెడ్‌కోచ్‌గా గంభీర్ బాధ్యతలు చేపట్టాడు. అయితే.. ఆరంభంలో శ్రీలంకతో వన్డే సిరీస్‌లో ఓటమి, న్యూజిలాండ్‌తో స్వదేశంలో వైట్‌వాష్ అవడం.. ఆ తర్వాత బోర్డర్ గావస్కర్ ట్రోఫీని కోల్పోవడంతో గంభీర్‌పై విమర్శలు వచ్చాయి. ఈ ఓటములతో అతడి భవిష్యత్‌పై కూడా ప్రశ్నలు లేవనెత్తాయి. తనను తాను నిరూపించుకోవడానికి ఈ ఛాంపియన్స్ ట్రోఫీ చివరి అవకాశమని కూడా పలువురు పేర్కొన్నారు. ఈ ప్రతిష్ఠాత్మక టోర్నీలో జట్టును విజయపథాన నడిపించి అందరి నోళ్లు మూయించాడు.

### తనదైన వ్యూహాలతో..

ఈ ఛాంపియన్స్ ట్రోఫీ విజయంలో కోచ్‌గా గంభీర్ పాత్ర ఎంతో కీలకం. తనదైన వ్యూహాలతో జట్టును ముందుకు నడిపించాడు. దీంతో టీమ్ఇండియా ఓటమే ఎరగకుండా ఫైనల్ వరకూ దూసుకొచ్చి ట్రోఫీని ముద్దాడింది. దుబాయ్‌లోని పిచ్ పరిస్థితులకనుగుణంగా జట్టులోని వనరులను సమర్థంగా వినియోగించుకోవడంలో అతడి ప్రణాళికలు అమోఘం. ఐదుగురు స్పిన్నర్లతో జట్టును ప్రకటించినప్పుడు.. ఎన్నో విమర్శలు వచ్చినప్పటికీ.. చివరికి అదే సరైన నిర్ణయమని ఈ విజయంతో గంభీర్ నిరూపించాడు. బ్యాటింగ్ ఆర్డర్‌లో అక్షర్ పటేల్‌ను ముందుకుతీసుకువచ్చి అద్భుత ఫలితాలు సాధించాడు. ఇక మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి, హర్షిత్ రాణా లాంటి ఆటగాళ్లలో ప్రతిభను గుర్తించి ముందుకుతీసుకువచ్చి టీమ్ఇండియాకు అందించాడు.

### అతడి ముఖంలో అరుదైన చిరునవ్వు..

ఇక ఎప్పుడూ గంభీరంగా కనిపించే గౌతమ్ గంభీర్ ముఖంలో.. ఈ ఫైనల్‌లో విజయం సాధించిన అనంతరం అరుదైన చిరునవ్వు కనిపించింది. ఇది అందరి దృష్టిని ఆకర్షించింది. మ్యాచ్ అనంతరం ఆటగాళ్లతో కలిసి ఫొటోలు దిగుతున్న సమయంలో అతడు నవ్వుతూ కనిపించాడు. హార్దిక్ పాండ్య తన ఇంటర్వ్యూ మధ్యలో హెడ్‌కోచ్ వైపు చూపించినప్పుడు ఆ దృశ్యాలు కెమెరాకు చిక్కాయి. "జట్టులోని అందరిలో ఎంతో ఆత్మవిశ్వాసం ఉంది. అటు చూడండి.. అందరూ అతడి చుట్టూ చేరి ఎంత సంతోషంగా ఉన్నారో..' అంటూ గంభీర్ చుట్టూ చేరి ఫొటోలు దిగుతున్న ఆటగాళ్ల వైపు హార్దిక్ చూపించాడు. గంభీర్ ఎంతో అద్భుతమైన వ్యక్తి అని.. ఎప్పుడూ నవ్వుతూ ఉంటాడని అని హార్దిక్ పేర్కొన్నాడు.

## ఇతర దేశాలకు ఆడుతున్న

# టాప్-10 భారత సంతతి క్రికెటర్లు

**దుబాయ్ : భారత సంతతికి చెందిన చాలామంది క్రికెటర్లు ఇతర దేశాలకు ఆడి పేరు ప్రఖ్యాతలు గడించారు. ఛాంపియన్స్ ట్రోఫీ-2025లో రచిన్ రవీంద్ర (న్యూజిలాండ్‌కు ఆడుతున్న భారత సంతతి ఆటగాడు) ప్లేయర్ ఆఫ్ ద టోర్నీగా నిలిచిన నేపథ్యంలో భారత సంతతి క్రికెటర్ల ప్రస్తావన వచ్చింది. ఇతర దేశాలకు ఆడిన, ఆడుతున్న భారత సంతతి టాప్-10 క్రికెటర్లపై ఓ లుక్కేద్దాం.**




1. రచిన్ రవీంద్ర (న్యూజిలాండ్)
2. కేశవ్ మహారాజ్ (సౌతాఫ్రికా)
3. ఐష్ సోధి (న్యూజిలాండ్)
4. సునీల్ నరైన్ (వెస్టిండీస్)
5. రవి బొపారా (ఇంగ్లండ్)
6. శివ్‌నరైన్ చంద్రపాల్ (వెస్టిండీస్)
7. మాంటి పనేసర్ (ఇంగ్లండ్)
8. తేజ నిడమనూరు (నెదర్లాండ్స్)
9. మోనాంక్ పటేల్ (యూఎస్ఏ)
10. మిలింద్ కుమార్ (యూఎస్ఏ)

రచిన్ రవీంద్ర- నవంబర్ 18, 1999న రచిన్ న్యూజిలాండ్‌లోని వెల్లింగ్టన్‌లో బెంగళూరుకు చెందిన దంపతులకు జన్మించాడు. ఐదు సంవత్సరాల వయసులోనే క్రికెట్ ఆడటం ప్రారంభించిన రచిన్.. తండ్రి రవి కృష్ణమూర్తిచే (మాజీ బెంగళూరు క్లబ్ ఆటగాడు) ప్రభావితం చేయబడ్డాడు. కృష్ణమూర్తి రచిన్ పేరును భారత క్రికెట్ దిగ్గజాలు సచిన్ టెండూల్కర్, రాహుల్ ద్రవిడ్ పేర్లు కలిసొచ్చేలా పెట్టాడు. రచిన్ 2021లో న్యూజిలాండ్ తరపున అరంగేట్రం చేశాడు. స్పిన్ బౌలింగ్ ఆల్‌రౌండర్ అయిన రచిన్.. అనతికాలంలో స్టార్‌గా ఎదిగాడు.

కేశవ్ మహారాజ్- ఫిబ్రవరి 7, 1990న దక్షిణాఫ్రికాలోని దర్బన్‌లో జన్మించిన కేశవ్ మహారాజ్ భారతీయ కుటుంబం నుండి వచ్చాడు. ?కేశవ్ మహారాజ్ పూర్వీకులు ఉత్తరాది ప్రాంతానికి చెందిన వారని తెలుస్తుంది. కేశవ్ 2016లో దక్షిణాఫ్రికా తరపున టెస్ట్ అరంగేట్రం చేశాడు. అతికొద్ది కాలంలోనే టాప్ లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్లలో ఒకరిగా మారాడు. దక్షిణాఫ్రికా సాధించిన అనేక టెస్ట్ విజయాలలో మహారాజ్ కీలక పాత్ర పోషించాడు. 2021లో వెస్టిండీస్‌పై మహారాజ్ సాధించిన హ్యాట్రిక్ మరపురానిది.

ఐష్ సోధి- ఇందర్‌బీర్ సింగ్ 'ఇష్' సోధి అక్టోబర్ 31, 1992న పంజాబ్‌లోని లూథియానాలో జన్మించాడు. సోధి తన ప్రారంభ దినాలను న్యూజిలాండ్‌లో గడిపాడు. సోధి 2013లో న్యూజిలాండ్ తరపున అరంగేట్రం చేశాడు. పరిమిత ఓవర్ల ఫార్మాట్‌లో సోధికి మంచి ప్రదర్శనకారుడిగా పేరుంది. ముఖ్యంగా టీ20 ఫార్మాట్‌లో సోధి చెలరేగిపోతాడు.

సునీల్ నరైన్- 1988, మే 26న ట్రినిడాడ్ అండ్ టొబాగోలో భారతీయ తల్లిదండ్రులకు జన్మించిన సునీల్ నరైన్ మిస్టరీ స్పిన్ బౌలింగ్‌కు ప్రసిద్ధి చెందాడు. 2011లో విండీస్ తరపున అరంగేట్రం చేసిన నరైన్.. 2012 టీ20 ప్రపంచ కప్‌లో వెస్టిండీస్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. నరైన్ విశ్వవ్యాప్తంగా దాదాపు అన్ని ప్రైవేట్ లీగ్‌ల్లో ఆడతాడు.

రవి బొపారా- మే 4, 1985న లండన్‌లో భారతీయ తల్లిదండ్రులకు జన్మించిన రవి బొపారా.. అన్ని ఫార్మాట్‌లలోనూ ఇంగ్లండ్‌కు ప్రాతినిధ్యం వహించాడు. 2007లో ఇంగ్లండ్ తరపున అరంగేట్రం చేసిన బొపారా.. తన స్టైలిష్ బ్యాటింగ్‌తో పాటు మీడియం పేస్ బౌలింగ్‌కు ప్రసిద్ధి చెందాడు. వన్డే, టెస్ట్‌ల్లో బొపారాకు మంచి ట్రాక్ రికార్డు ఉంది.

శివ్‌నరైన్ చంద్రపాల్- వెస్టిండీస్ క్రికెట్‌లో అత్యంత నమ్మకమైన బ్యాటర్లలో ఒకరైన శివ్‌నరైన్ చంద్రపాల్ ఆగస్టు 16, 1974న గయానాలోని ఒక భారతీయ కుటుంబంలో జన్మించాడు. 1994లో విండీస్ తరపున అరంగేట్రం చేసిన చంద్రపాల్.. తన విలక్షణమైన బ్యాటింగ్ భంగిమతో ప్రసిద్ధి చెందాడు. చంద్రపాల్ తన కెరీర్‌లో 20000కు పైగా పరుగులు సాధించాడు. ఘనమైన విండీస్ క్రికెట్ చరిత్రలో చంద్రపాల్ తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు.

మాంటీ పనేసర్- మద్‌సుదేన్ సింగ్ 'మాంటీ' పనేసర్ 1982 ఏప్రిల్ 25న ఇంగ్లండ్‌లోని లూటన్‌లో పంజాబీ దంపతులకు జన్మించాడు. మాంటీ 2006లో ఇంగ్లండ్ తరపున టెస్ట్? అరంగేట్రం చేశాడు. ఎడమచేతి వాటం స్పిన్నర్ అయిన మాంటీ ఇంగ్లండ్ తరపున టెస్ట్‌ల్లో విశేషంగా రాణించాడు. మాంటీ.. ఇంగ్లండ్ యాషెస్ సిరీస్ గెలుపుల్లో కీలకపాత్ర పోషించాడు.

తేజ నిడమనూరు- ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో జన్మించిన తేజ నిడమనూరు నెదర్లాండ్స్‌కు ఆడుతున్నాడు. పరిమిత ఓవర్ల ఫార్మాట్లలో తేజ మంచి ప్రదర్శనకారుడిగా గుర్తింపు తెచ్చుకున్నాడు. తేజ నెదర్లాండ్స్ గెలిచిన చాలా మ్యాచ్‌ల్లో కీలకపాత్ర పోషించాడు. నెదర్లాండ్స్‌కు రాకముందు తేజ క్రికెట్ అవకాశాల కోసం న్యూజిలాండ్‌లో గడిపాడు. ఆల్‌రౌండర్ అయిన తేజ ఐసీసీ టోర్నీల్లో విశేషంగా రాణించి? మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు.

మోనాంక్ పటేల్- గుజరాత్‌లో మే 1, 1993న జన్మించిన మోనాంక్ పటేల్ అమెరికాకు వలస వచ్చి అమెరికన్ క్రికెట్‌లో మంచి పేరు గడించాడు. పటేల్.. యూఎస్ఏ జట్టుకు టాపార్డర్ బ్యాట్స్‌మన్‌గా, వికెట్ కీపర్‌గా సేవలందస్తాడు. ఇటీవల జరిగిన టీ20 వరల్డ్‌కప్, అంతకుముందు జరిగిన మేజర్ లీగ్ క్రికెట్‌లో మోనాంక్ అద్భుత ప్రదర్శనలు చేశాడు.

మిలింద్ కుమార్- ఫిబ్రవరి 15, 1991న ఢిల్లీలో జన్మించిన మిలింద్ కుమార్ భారత దేశవాళీ క్రికెట్‌లో చాలా పరుగులు చేశాడు. తదనంతరం అతను అమెరికాకు మకాం మార్చి అమెరికా జాతీయ జట్టు తరపున ఆడటం ప్రారంభించాడు. మిలింద్ అనతి కాలంలోనే యూఎస్ఏ జట్టులో కీలక ఆటగాడిగా స్థిరపడ్డాడు.

# అప్పుడు విమర్శలు ఎదుర్కొని.. ఇప్పుడు జట్టును గెలిపించి..!

దుబాయ్ : అద్భుత ప్రదర్శనతో ఓటమే లేకుండా ఈ ఛాంపియన్స్ ట్రోఫీలో టీమ్ఇండియా జైత్రయాత్ర కొనసాగింది. ఈ విజయం ప్రతీ ఆటగాడిలో ఎంతో ఉత్సాహం నింపింది. ముఖ్యంగా వికెట్ కీపర్ బ్యాటర్ కేఎల్ రాహుల్‌కు. ఫైనల్‌లో 34 పరుగులతో నాటౌట్‌గా నిలిచి అతడు ఆడిన ఇన్నింగ్స్ ఎంతో కీలకం. ఇక 2023 వన్డే ప్రపంచకప్ ఫైనల్‌లో కేఎల్ ఇన్నింగ్స్‌పై ఎన్నో విమర్శలు వచ్చాయి. మరీ నెమ్మదిగా ఆడాడంటూ అతడి ఆటతీరుపై పలువురు ప్రశ్నలు కురిపించారు. ఆ బాధ నుంచి ఈ ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ ఇన్నింగ్స్ కేఎల్ రాహుల్‌కు విముక్తి కల్పించింది.



### అప్పుడు అలా..

2023 వన్డే ప్రపంచకప్‌లో భారత్ ఇలాగే ఒక్క ఓటమి లేకుండా ఫైనల్ వరకూ చేరింది. అయితే.. చివరి మెట్టుపై బోల్తా పడింది. దీంతో ఆస్ట్రేలియా విజేతగా నిలిచింది. అయితే అప్పుడు ఫైనల్‌లో కేఎల్ రాహుల్ ఆటతీరుపై విమర్శలు వచ్చాయి. 107 బంతులు ఎదుర్కొని అతడు 66 పరుగులు మాత్రమే చేశాడు. ఇన్నింగ్స్‌లో ఒకేఒక్క ఫోర్ బాదాడు. జట్టులో టాప్ స్కోరర్‌గా నిలిచినప్పటికీ.. చాలా నెమ్మదిగా ఆడాడని విమర్శలు వచ్చాయి. అప్పుడు ఓటమి తాలుకు బాధతోపాటు తనపై వచ్చిన విమర్శలతో కేఎల్ ఎంతో ఇబ్బందిపడ్డాడు.

### ఇప్పుడు ఇలా..

ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో ఒత్తిడిని తట్టుకుంటూ కేఎల్ రాహుల్ అద్భుతంగా బ్యాటింగ్ చేశారు. సెమీస్‌లో కీలక ఇన్నింగ్స్ ఆడిన రాహుల్ జట్టుకు అవసరమైన స్థితిలో మరోసారి అదరగొట్టాడు. ఏమాత్రం తడబాటు లేకుండా బ్యాటింగ్ చేశాడు. చివరి రెండు ఓవర్లలో 12 పరుగులు చేయాల్సిన పరిస్థితి. జేమీసన్ బౌలింగ్‌లో హార్దిక్ ఔట్ కావడంతో ఉత్కంఠ రేగినా భారత్‌కు కంగారుపడాల్సిన అవసరం లేకపోయింది. ఆఖర్లో ఎలాంటి నాటకీయతకు అవకాశం లేకుండా జడేజాతో కలిసి రాహుల్.. జట్టును విజయపథంలో నడిపించాడు. బ్యాటింగ్ ఆర్డర్‌లో అక్షర్ పటేల్‌ను పైకి పంపి.. తనను ఆ తర్వాత ఆడించినప్పటికీ ఏమాత్రం ఆత్మవిశ్వాసం కోల్పోలేదు. బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్ ఆడి జట్టు ట్రోఫీని నెగ్గడంలో రాహుల్ కీలకంగా నిలిచాడు. దీంతో అతడి ఆటతీరుపై సర్వత్రా ప్రశంసలు కురుస్తున్నాయి.

## ఐపీఎల్‌లో పొగాకు, మద్యం

# ప్రకటనలు వద్దు: కేంద్రం

**బెంగళూరు : ఇండియన్ ప్రీమియర్ లీగ్ (2025)లో పొగాకు, మద్యం ప్రకటనలను నిషేధించాలని కేంద్రం ఆదేశించింది. ఈమేరకు ఐపీఎల్ ఛైర్మన్ అరుణ్ ధుమాల్‌కు కేంద్ర ఆరోగ్యశాఖ లేఖ రాసింది. మార్చి 22 నుంచి ఈ లీగ్ ప్రారంభం కానున్న సంగతి తెలిసిందే.**

"భారత యువతకు ఆదర్శంగా ఉండే క్రికెట్ ఆటగాళ్లకు ఏ రకమైన పొగాకు లేక మద్యం ప్రకటనలతో సంబంధం ఉండకూడదు. ఐపీఎల్, సంబంధిత కార్యక్రమాలు జరిగే స్టేడియం ప్రాంగణాలు, జాతీయ మీడియాలో ప్రసారమయ్యే సెషన్‌ల సమయంలో పొగాకు, మద్యం ప్రకటనలు ఇవ్వొద్దు. అమ్మకాలపై కూడా నిషేధం ఉంది. ఈ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలి" అని కేంద్రం ఆదేశించింది.

మార్చి 22 నుంచి మే 25 వరకు ఐపీఎల్ 2025 సీజన్ అలరించనుంది. మొత్తం 74 మ్యాచులు 65 రోజులపాటు జరుగుతాయి. తొలి మ్యాచ్ మార్చి 22న డిఫెండింగ్ ఛాంపియన్ కోల్‌కతా నైట్‌రైడర్స్ - రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య ఈడెన్ గార్డెన్స్ వేదికగా ప్రారంభం కానుంది. మార్చి 23న ఉప్పల్ వేదికగా హైదరాబాద్ - రాజస్థాన్ జట్ల మధ్య పోరు ఉండనుంది. ఈ సమయంలో క్రికెట్ అభిమానులు టీవీలు, మొబైళ్లను వదలరు. దాంతో ఐపీఎల్‌పై అడ్వటైజర్లు ఎక్కువ దృష్టిపెడుతుంటారు. ఈనేపథ్యంలోనే కేంద్రం నుంచి స్పందన వచ్చింది.

"ప్రతి ఏడాది భారత్‌లో సంభవిస్తోన్న 70 శాతం మరణాలకు దీర్ఘకాలిక వ్యాధులైన క్యాన్సర్, ఊపిరితిత్తుల సంబధిత వ్యాధులు, హైపర్‌టెన్షన్, మధుమేహం కారణమవుతున్నాయి. పొగాకు, ఆల్కహాల్ వాడకం ఈ దీర్ఘకాలిక వ్యాధులకు దారితీస్తున్నాయి. పొగాకు సంబంధిత మరణాల్లో భారత్ రెండో స్థానంలో ఉంది" అని కేంద్రం పేర్కొంది.

# అందుకే స్టంప్స్ వెనక లేను: కుల్దీప్



**దుబాయ్ : సెమీస్, ఫైనల్స్‌లో కుల్దీప్ యాదవ్ బౌలింగ్ వేసిన అనంతరం స్టంప్స్ వెనక ఉండకుండా.. త్రో విసిరిన బంతిని పట్టుకోకుండా కెప్టెన్ రోహిత్, విరాట్ ఆగ్రహానికి గురయ్యాడు. తాజాగా ఫైనల్ మ్యాచ్‌లో విజయం సాధించిన అనంతరం తాను ఆ త్రోలను ఎందుకు పట్టుకోలేదో వివరణ ఇచ్చాడు.**

ఫైనల్ మ్యాచ్‌లో 41వ ఓవర్‌లో కుల్దీప్ విసిరిన బంతిని పాయింట్‌లోకి నెట్టి ఓ సింగిల్‌ను తీయడానికి బ్రాస్‌వెల్ ప్రయత్నించాడు. అదే సమయంలో రవీంద్ర జడేజా మెరుపు వేగంతో బంతిని అందుకొని నాన్‌స్ట్రైకర్ వైపు విసిరాడు.. అది వికెట్లకు చాలా దగ్గర నుంచి వెళ్లింది. అక్కడే ఉన్న కుల్దీప్ స్టంప్స్ వెనక్కి చేరి బంతిని పట్టుకోవడానికి ప్రయత్నించలేదు. ఆసీస్‌తో సెమీస్ సందర్భంగా కూడా స్టీవ్ స్మిత్ ఆడిని బంతిని ఇలానే చేయడంతో.. కెప్టెన్ రోహిత్, విరాట్ కోహ్లీ తమదైన శైలిలో ముతక భాషలో హెచ్చరించారు. ఫైనల్స్ తర్వాత ఓ స్పోర్ట్స్ యాంకర్ కుల్దీప్ వద్ద దీని ప్రస్తావన తీసుకొస్తూ.. "స్టంప్స్ వెనక్కి ఎందుకు వెళ్లవు" అని ప్రశ్నించాడు.

కుల్దీప్ దీనికి స్పందిస్తూ "అదేం కాదు.. జడ్డూ అన్న త్రో వేస్తే పట్టుకోవడానికి ఎవరూ సిద్ధంగా ఉండరు.. ఎందుకంటే అతడికి కేవలం స్టంప్స్ మాత్రమే కనిపిస్తాయి. అంతవేగంగా బంతిని విసిరితే నేను పట్టుకోలేను కూడా. అప్పటికీ స్టంప్స్ వెనక్కి వచ్చాను.. జడ్డూకు కనిపించలేదు. ఫైనల్ మ్యాచ్‌లో ఒత్తిడి ఉంటుంది. మొదట్లోనే వికెట్ లభించడంతో ఆత్మవిశ్వాసం వచ్చింది. మొత్తం స్పెల్‌బాగా గడిచింది. బౌలింగ్‌ను ఎంజాయ్ చేశాను" అని పేర్కొన్నాడు.

ఇక పక్కనే ఉన్న జడేజా స్పందిస్తూ.. "2013లో నేను జూనియర్‌ను అందుకే అంత ఒత్తిడి లేదు. ఇప్పుడు నేను సీనియర్ ప్లేయర్‌ను అందుకే కొంత అదనపు ఒత్తిడి ఉంటుంది. కుల్దీప్ వంటి వారికి ఏం చేయాలో చెప్పాల్సి ఉంటుంది. కానీ, ఈ రోజుల్లో జూనియర్లు ఓ పట్టాన అంగీకరించరు. ముఖంమీదనే చెప్పేస్తారు. వారిని డీల్ చేయడం పెద్ద విషయం" అని పేర్కొన్నాడు.

### విలియమ్సన్‌కు విరాట్ మెసేజ్..

ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్‌లో గాయపడిన కీవిస్ బ్యాటర్ కేన్ విలియమ్సన్‌కు భారత్ ఆటగాడు విరాట్ కోహ్లీ స్పెషల్ మెసేజ్ ఇచ్చాడు. రెండో ఇన్నింగ్స్‌లో ఫీల్డింగ్‌కు కూడా కేన్ రాలేదు. మ్యాచ్ అనంతరం బ్రాడ్‌కాస్టర్‌తో మాట్లాడుతూ "న్యూజిలాండ్ కొన్నేళ్లుగా పెద్ద టోర్నమెంట్లలో చాలా స్థిరంగా ఆడుతోంది. వారి జట్టులో అద్భుతమైన ప్రతిభావంతులు ఉన్నారు. ఆ ప్రతిభను పూర్తిస్థాయిలో వాడుకొంటోంది. ప్రపంచంలో అత్యుత్తమ ఫీల్డింగ్ జట్టు అదే. తాము ప్రపంచంలోనే టాప్ జట్లలో ఎందుకున్నామో ఆటతీరుతో వారు తరచూ నిరూపిస్తుంటారు. నా మంచి మిత్రుడు విలియమ్సన్ ఓడిపోవడం నాకు బాధగా ఉంది. కానీ, అతడు విజేతగా నిలిచిన సమయాల్లో చాలా సార్లు నేను ఓడిపోయాను. మా మధ్య ప్రేమాభిమానాలే ఉన్నాయి" అని విరాట్ తెలిపాడు.

CINIMA NEWS
https://epaper.teluguraastram.com
తెలుగురాష్ట్రం దినపత్రిక

## కావాలనే అవతార్ లో అవకాశం వదులుకున్న: గోవిందా



ప్రపంచ సినీ చరిత్రలో నిలిచిపోయే చిత్రాల్లో అవతార్ ఒకటి. హాలీవుడ్ దిగ్గజ దర్శకుడు జేమ్స్ కామెరూన్ రూపొందించిన ఈ విజువల్ మాస్టర్‌పీస్ సినిమాటిక్ విజువల్స్, అద్భుతమైన స్టోరీటెల్లింగ్‌తో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. 2009లో వచ్చిన 'అవతార్' ప్రపంచ వ్యాప్తంగా రూ.20,000 కోట్లకు పైగా వసూలు చేసి, ఇప్పటికీ అత్యధిక కలెక్షన్లు సాధించిన సినిమాల్లో ఒకటిగా నిలిచింది. ఆ తర్వాత 2022లో అవతార్: ది వే ఆఫ్ వాటర్ విడుదలై మరోసారి రికార్డులను తిరగరాసింది. ఇలాంటి గ్రాండ్ ప్రాజెక్ట్‌లో నటించే అవకాశం వచ్చినా, ఎవరు వదులుకుంటారు? కానీ బాలీవుడ్ యాక్టర్ గోవింద మాత్రం 'అవతార్'లో నటించే అవకాశాన్ని సున్నితంగా తిరస్కరించారని తాజా ఇంటర్వ్యూలో వెల్లడించారు. దీంతో ఈ వార్త ప్రస్తుతం సినీ ప్రియుల్లో ఆసక్తికర చర్చకు దారి తీసింది. ఓ ఇంటర్వ్యూలో గోవింద మాట్లాడుతూ, అవతార్ సినిమా నుంచి తనకు వచ్చిన అవకాశాన్ని ఎలా తిరస్కరించాల్సి వచ్చిందో వివరించారు. అమెరికాలో ఉన్న ఓ సర్దార్జీకి నేను బిజినెస్ ఐడియా ఇచ్చాను. అది మంచి విజయాన్ని సాధించడంతో అతను నన్ను జేమ్స్ కామెరూన్ దగ్గరకు తీసుకెళ్లాడు. అక్కడ నాకు డిన్నర్ ఏర్పాటు చేసి, 'అవతార్' లోని 'స్పైడర్' అనే కీలక పాత్రలో నటించమని ఆఫర్ ఇచ్చారు. ఈ పాత్రకు రూ.18 కోట్లు పారితోషికంగా ఇస్తామన్నారు. అయితే మొత్తం 410 రోజుల షుటింగ్ ఉంటుందని చెప్పారు. మొదట నేను అంగీకరించాను. కానీ శరీరానికి పూర్తి మేకప్ వేసుకోవాల్సి వస్తుంది అని తెలియగానే, అది నాకు సాధ్యం కాదని చెప్పేశాను. మీ 18 కోట్లు నాకు వద్దు. నేను అలాంటి మేకప్ వేయించుకుంటే ఆసుపత్రిలో చేరాల్సివస్తుంది అని వారికి చెప్పాను. తర్వాత ఆ పాత్రను పోషించిన నటుడిని చూసి ఆశ్చర్యపోయాను. అద్భుతంగా నటించాడు. గోవింద చెప్పిన ఈ మాటలు ప్రస్తుతం బాలీవుడ్, టాలీవుడ్, హాలీవుడ్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. 2025 డిసెంబర్ 19న 'అవతార్ 3' విడుదల కానుంది. ఇందులో పూర్తిగా నెగటివ్ నావీ తెగలు ఉండబోతున్నట్లు దర్శకుడు కామెరూన్ హింట్ ఇచ్చారు. అవతార్ 4 2029లో, అవతార్ 5 2031లో విడుదల కానున్నాయి. ఇంత వరకు అవతార్ టీమ్ నుంచి గోవిందకు నిజంగా ఆఫర్ వచ్చిందా అనే దానిపై ఎటువంటి అధికారిక ప్రకటన లేదు. కానీ బాలీవుడ్ సినిమాలకు కాస్త దూరంగా ఉన్న గోవింద మళ్లీ తన పేరును హాట్ టాపిక్‌గా మార్చుకునేందుకు ఇలా మాట్లాడినట్టు అనిపిస్తోంది. ఈ కథ నిజమైనా, అబద్ధమైనా %-% అవతార్ ఫ్రాంచైజీ సక్సెస్, హాలీవుడ్ సినిమాల స్థాయి, బాలీవుడ్ నటులకు విదేశీ అవకాశాల గురించి మాత్రం మళ్లీ చర్చ ప్రారంభమైంది. అవతార్ లాంటి విజువల్ వండర్‌లో నటించే అవకాశం వస్తే సాధారణంగా ఎవ్వరూ తిరస్కరించరు. కానీ గోవింద మాత్రం ఆఫర్‌ను వదులుకున్నానని చెప్పడం ఆశ్చర్యకరం. ఇది నిజమా? లేక బాలీవుడ్‌కు కాస్త దూరంగా ఉన్న గోవింద మళ్లీ దృష్టిని తనపై కేంద్రీకరించుకోవడానికి చెప్పిన మాటలా? అన్నది మాత్రం ఇప్పటికీ ప్రశ్నార్థకమే!



## 'రేఖా చిత్రం'.. ఓటీటీలోకి మలయాళ క్రైమ్ థ్రిల్లర్!




ప్రపంచవ్యాప్తంగా గెలుచుకున్న మలయాళ హిట్ సినిమా "రేఖాచిత్రం" ఇప్పుడు తెలుగు ప్రేక్షకులకు అందుబాటులోకి వచ్చింది. జనవరి 9వ తేదీన విడుదలై భారీ వసూళ్లను రాబట్టిన ఈ సినిమా, ఇప్పుడు తెలుగు ప్రేక్షకులకు ఆహా ఓటీటీ ప్లాట్‌ఫామ్ లో స్ట్రీమింగ్ అవ్వబోతుంది. "రేఖాచిత్రం" జోఫిన్ చాకో దర్శకత్వం వహించిన మిస్టరీ క్రైమ్ థ్రిల్లర్. ఈ సినిమాకు ప్రధాన పాత్రల్లో ఆసిఫ్ అలీ మరియు అనశ్వర రాజన్ నటించారు. "రేఖాచిత్రం" కథ చాలా ఆసక్తికరంగా ప్రారంభమవుతుంది. రాజేంద్రన్ అనే శ్రీమంతుడు, 40 సంవత్సరాల క్రితం ఒక ఫారెస్టు ఏరియాలో తన స్నేహితులతో కలిసి ఒక అమ్మాయిని పూడ్చిపెట్టడం గురించి ఆత్మహత్య చేసుకునే ముందు సెల్ఫీ వీడియో వదిలిస్తాడు. అతను చెప్పిన చోట, ఒక యువతి శవం బయటపడుతుంది. దానితో పాటు ప్రశ్నలు వస్తాయి ఆ యువతి ఎవరు? ఆమెను ఎవరు చంపారు? అప్పట్లో రాజేంద్రన్ తో కలిసి ఉన్న అతని స్నేహితులు ఎవరు? ఈ ప్రశ్నలకు సమాధానాలను వెతుకుతూ కథ నడుస్తుంది. ఈ సినిమా సస్పెన్స్, మిస్టరీ, క్రైమ్ మరియు థ్రిల్లర్ అంశాలను అద్భుతంగా మేళవించింది. ఆసిఫ్ అలీ మరియు అనశ్వర రాజన్ ఇక్కడ కీలక పాత్రలను పోషించి ప్రేక్షకులను అందమైన ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. ఈ సినిమా ప్రధానంగా ఆసిఫ్ అలీ మరియు అనశ్వర రాజన్ మధ్య ఉన్న కెమిస్ట్రీని చుట్టూ తిరుగుతుంది. ఇద్దరు ఈ కథలో సస్పెన్స్ మరియు థ్రిల్లర్ తరహా ఎమోషనల్ స్ట్రగుల్స్ సజీవంగా చూపించారు. వారి నటన సినిమాను మరింత నమ్మకంగా, ఆకట్టుకునేలా చేసింది. ఆసిఫ్ అలీ నటనకు ప్రత్యేకంగా ప్రస్తావన ఇచ్చేందుకు అనేక కారణాలు ఉన్నాయి. అతని గంభీరత, నమ్మకమైన ప్రదర్శన ఈ సినిమాలో ప్రధానంగా కనిపిస్తుంది. అనశ్వర రాజన్ కూడా తన పాత్రలో పూర్తి స్థాయి పటుత్వాన్ని చూపించారు, ఆమె సపోర్టింగ్ పాత్ర కూడా చాలా బలంగా నిలిచింది. ఈ సినిమా అద్భుతంగా రూపొందించబడిన పాత్రలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. ముఖ్యంగా, మమ్ముట్టి పాత్ర మరింత ఆసక్తిని పెంచుతుంది. అతను ఈ సినిమాలో ఒక అతిథి పాత్రలో కనిపించి ప్రేక్షకులను ఆశ్చర్యపరుస్తాడు. మమ్ముట్టి యొక్క స్టైల్ మరియు ప్రదర్శన ప్రేక్షకులను ఆకట్టుకోవడానికి తప్పకుండా కారణం అవుతుంది. "రేఖాచిత్రం" సినిమా అన్ని క్రైమ్ థ్రిల్లర్ జోనర్ లో మిస్టరీ, టెన్షన్, ఊహలు, మరియు సస్పెన్స్ లతో నిండి ఉంది. చిత్రంలోని ప్రతి సంఘటన, ప్రతి క్లూ, ప్రతి సన్నివేశం ప్రేక్షకులను మరింత మంత్రముగ్ధులను చేయడంలో సహాయపడుతుంది. అనేక మలుపులు, టర్న్లు ఉన్న ఈ కథ చివరికి అద్భుతమైన తీర్మానానికి చేరుకుంటుంది. సినిమా ఇప్పటికే సోనీ లివ్ ఓటీటీ ప్లాట్‌ఫామ్ పైకి వచ్చింది. తెలుగులోనూ ఇప్పుడు ఆహా ఓటీటీ ద్వారా అందుబాటులోకి రాబోతోంది. 14వ తేదీ నుండి "రేఖాచిత్రం" తెలుగు ప్రేక్షకులకు మరింత చేరువ అవుతుంది. జోఫిన్ చాకో ఈ సినిమా డైరెక్షన్ లో అపారమైన ప్రతిభను ప్రదర్శించారు. ఆయన తల్లి, ప్రేమ, మైత్రి, ఇన్నోవేటివ్ ఫిల్మ్ ప్రొడక్షన్ విధానాలను సమర్థంగా కట్టిపడేసారు. ప్రేక్షకులను థ్రిల్ చేయడంలో ఆయన యొక్క విజువల్ స్టోరీ టెల్లింగ్ స్పెషలిటీ సాయపడింది.



## 'డ్రాగన్' సినిమా

# ఓటీటీకి విడుదల

'డ్రాగన్' సినిమా ఓటీటీకి విడుదల మీ కథనాన్ని అనుసరిస్తూ, మరింత సహజంగా, స్పష్టంగా, ఆకర్షణీయంగా ఉండేలా ఈ కథనాన్ని పునర్రచన చేయబోతున్నాను. %ాజుఉ% లక్ష్యంగా ఉంచి, ప్రతీ వాక్యం చదివే వారికి సులభంగా అర్థమయ్యేలా రాసి, గరిష్టంగా 10 పదాలకు మించి ఉండకుండా చేస్తాను. ప్రదీప్ రంగనాథన్, కయాదు లోహర్, అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రల్లో నటించిన 'రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్' సినిమా ఫిబ్రవరి 21న థియేటర్లలో విడుదలైంది. అశ్వత్ మారిముత్తు దర్శకత్వం వహించిన ఈ చిత్రం, తెలుగు, తమిళ భాషల్లో ఒకేసారి ప్రేక్షకుల ముందుకు వచ్చింది. కామెడీ, డ్రామా, ప్రేమ కథాంశాలతో తెరకెక్కిన ఈ సినిమాకు లియోన్ జేమ్స్ సంగీతం అందించాడు. సినిమాపై పెద్దగా అంచనాలు లేకపోయినా, విడుదలైనప్పటి నుంచి ఇది కలెక్షన్ల సునామీ సృష్టిస్తోంది. 35 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం, ఇప్పటివరకు 120 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. మౌత్ టాక్ తో ప్రేక్షకుల అభిమానం పొందిన ఈ సినిమా, మరికొంతకాలం థియేటర్లలో దుమ్మురేపేలా కనిపిస్తోంది.

**ఓటీటీలో ఆలస్యంశొ%ప్రేక్షకుల డిమాండ్‌తో నెట్‌ఫ్లిక్స్ వెనుకడుగు**

ఈ సినిమా హిట్ టాక్ అందుకున్నందున, నెట్‌ఫ్లిక్స్ ముందుగా ఫిబ్రవరి 21న స్ట్రీమింగ్ చేయాలనుకుంది. అయితే థియేటర్లలో ఇంకా సినిమా జోరు కొనసాగుతుండటంతో, విడుదల తేదీని ఫిబ్రవరి 28కి మారుస్తూ నిర్ణయం తీసుకుంది. ఒక కాలేజ్ యువకుడు, తన ఇంటర్మీడియట్ చదువుతున్న సమయంలో ప్రేమలో పడతాడు. ప్రేమలో మునిగిపోయిన అతను, చదువును పట్టించుకోకుండా ఉంటాడు. ఆ కారణంగా విద్యలో వెనుకబడతాడు. కొంతకాలం తర్వాత లైఫ్‌లో సక్సెస్ సాధిస్తాడు. అప్పుడే గతంలో విడిపోయిన వారు తిరిగి అతని జీవితంలో ప్రవేశిస్తారు. ఆ తర్వాత ఏమవుతుంది? అనేదే కథ. 'రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్' అనూహ్యమైన విజయాన్ని సాధించడంతో, దాని వసూళ్లు ఇంకా కొనసాగుతాయని ట్రేడ్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. హాస్యం, ప్రేమ, భావోద్వేగాలతో ముడిపడిన ఈ సినిమా, అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. థియేటర్లో మిస్ అయితే, ఓటీటీలో ఎప్పుడొస్తుందో చూడాల్సిందే!




# త్వరలో సినిమాల్లోకి జగ్గారెడ్డి ఎంట్రీ...!

హైదరాబాద్: తాను త్వరలో సినిమాల్లోకి ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి ప్రకటించారు. ఓ ప్రేమ కథా చిత్రంలో కీలక పాత్ర పోషించనున్నట్లు తెలిపారు. 'మాఫియాను ఎదిరించి ఓ ఆడపిల్లకు పెళ్లి చేసే క్యారెక్టర్‌లో కనిపిస్తా. ఈ ఉగాదికి మూవీ స్క్రిప్ట్ వింటా. వచ్చే ఉగాదికి సినిమాను పూర్తి చేస్తామని తెలిపారు. అయితే సినిమాలో నటించే ముందు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, సీఎం రేవంత్ రెడ్డి అనుమతి తీసుకుంటానని వెల్లడించారు. ఇక ఈ సినిమా పేరు 'జగ్గారెడ్డి.. వార్ ఆఫ్ లవ్' అనే టైటిల్‌ను ఖరారు చేశామని తెలిపారు.




## కన్నప్ప' నుంచి... 'సగమై.. చెరిసగమై' అంటూ

# సాగే ప్రేమ పాట విడుదల

**మంచు విష్ణు ప్రధాన పాత్రలో కన్నప్ప**
**ఏప్రిల్ 25న విడుదల**
**ప్రమోషన్స్ వేగం పెంచిన టీమ్**

డైనమిక్ హీరో విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప'పై పాజిటివ్ బజ్ ఏర్పడిన సంగతి తెలిసిందే. శివా శివా శంకర పాట, రీసెంట్‌గా రిలీజ్ చేసిన రెండో టీజర్‌తో సినిమా మీద అంచనాలు మరింతగా పెరిగాయి. ఈ మూవీని ఏప్రిల్ 25న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ చేయబోతున్నారు. ఈ క్రమంలో మరింతగా ప్రమోషనల్ కార్యక్రమాలను పెంచేశారు. ఈ సందర్భంగా ఓ బ్యూటీఫుల్ లవ్ మెలోడీ సాంగ్‌ను సోమవారం నాడు రిలీజ్ చేశారు. విష్ణు మంచు, ప్రీతి ముకుందన్ కనిపించే 'సగమై.. చెరిసగమై' అంటూ సాగే ఈ పాటను తాజాగా విడుదల చేశారు. ఈ పాటను రేవంత్, సాహితి చాగంటి ఆలపించారు. స్టీఫెన్ దేవస్సీ బాణీ హృదయాన్ని హత్తుకునేలా ఉంది. శ్రీమణి సాహిత్యం అందరినీ ఆకట్టుకునేలా ఉంది. ఈ సాంగ్ చిత్రీకరించిన తీరు, ఇక ప్రభు దేవా, బృందా కొరియోగ్రఫీ చేసిన విధానం, విష్ణు మంచు-ప్రీతి ముకుందన్‌ను చూపించిన తీరు, వారిద్దరి మధ్య కెమిస్ట్రీ అద్భుతంగా ఉంది. శివ భక్తుడైన కన్నప్ప పురాణ కథను వెండితెరపై ఆవిష్కరించబోతోన్నారు. విష్ణు మంచు కన్నప్పగా, అక్షయ్ కుమార్ శివుడిగా, ప్రభాస్ రుద్రుడిగా, కాజల్ పార్వతీ మాతగా ఈ చిత్రంలో కనిపించనున్నారు. మోహన్ బాబు, మోహన్‌లాల్, బ్రహ్మానందం వంటి అద్భుతమైన తారాగణంతో తెరకెక్కిన కన్నప్ప చిత్రం ఏప్రిల్ 25న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.

TELUGU RASTRAM . Printed, Published and Owned by AITHABATHULA RAJASEKHAR. Printed at Ajay Sri Printers, D.No. 4/151, Aithabathulavari centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P Published at D.No. 4-151, Aithabathulavari Centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P. Editor: AITHABATHULA RAJASEKHAR, . RNI NO. APTEL/2016/66202, email: telugurastram2016@gmail.com, Phone No. 8074368339